ప్రజాశక్తి

ఆదివారం 6 ఏప్రిల్ 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

సిఎం వరాలు

ముప్పాళ్లలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన శిలాఫలకాలను ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, 'బంగారు కుటుంబాలు'లో భాగంగా బంగారమ్మ అనే మహిళ ఇంట్లో టీ కాసి కుటుంబ సభ్యులకు అందజేస్తున్న సిఎం చంద్రబాబు

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - చందర్లపాడు, నందిగామ : ఎన్‌టిఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్లలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం పర్యటించారు. వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపన శిలాఫలకాలను ఆవిష్కరించారు. రూ.5.75 కోట్లతో వెల్లటూరు గ్రామంలో ఫుట్‌వేర్ తయారీ యూనిట్ (పిఎం ఎజెఎవై నిధులు), రాష్ట్రవ్యాప్తంగా రూ.58.14 కోట్ల అంచనాతో 1938 కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్సులు (గురుకులం, ఎస్‌సి హాస్టళ్ల - స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ నిధులు), 221 ఆదర్శ గ్రామాల్లో రూ.62 కోట్ల అంచనాతో మౌలిక వసతుల అభివృద్ధి (పిఎంఎజెవై నిధులు), రాష్ట్ర వ్యాప్తంగా రూ.5.18 కోట్ల అంచనాతో ఆర్‌వో ప్లాంట్ల ద్వారా తాగునీటి సరఫరా పథకం (హాస్టళ్లు 100, గురుకుల పాఠశాలలు-53, పిఎం ఎజెఎవై నిధులు) నిర్మాణ పనులకు సిఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ప్రజావేదికలో సిఎం వరాల జల్లు కురిపించారు. వేదాద్రి - కంచల ఎత్తిపోతల పథకం మరమ్మతులకు రూ.15 కోట్లు, వీరులపాడు మండలం ఏనుగుగడ్డ వాగు అభివృద్ధికి రూ.2 కోట్లు, కంచికచర్ల మండలం నుండి ఏటూరు వరకు కాజ్వే నిర్మాణానికి రూ.2 కోట్లు, నందిగామలో పారిశ్రామికీకరణకు 500 ఎకరాలు సేకరించేందుకు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. సుబాబుల్ పంటకు గిట్టుబాటు ధర కల్పించడానికి కంపెనీ ప్రతినిధులతో సమీక్షిస్తామని (మిగతా 2లో)

ఉపకరణాలు పంపిణీ

ప్రజావేదిక వద్ద సాంఘిక సంక్షేమ శాఖ, ఎస్‌సి కార్పొరేషన్, వికలాంగుల సంక్షేమ శాఖ తదితర శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. మహిళలతో మాట్లాడారు. వికలాంగులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా వివిధ కేటగిరీలకు చెందిన 10 మంది లబ్ధిదారులకు రూ.3,40,200 విలువైన ఉపకరణాలను అందించారు. ఒక్కొక్కటి రూ.60 వేల చొప్పున మొత్తం రూ.1.80 లక్షల విలువైన మూడు బ్యాటరీ ట్రైసైకిళ్లను లబ్ధిదారులకు అందజేశారు. డిగ్రీ చదువుతున్న నలుగురు వికలాంగ విద్యార్థులకు ఒక్కొక్కటి రూ.35 వేల విలువైన ల్యాప్‌ట్యాప్‌లను అందజేశారు. ఒక్కొక్కటి రూ.8,500 విలువైన రెండు వీల్‌ఛైర్లను లబ్ధిదారులకు అందజేశారు. అలాగే రూ.3,200 విలువైన వినికిడి యంత్రాన్ని లబ్ధిదారునికి అందించారు.

కొలికపూడిని పట్టించుకోని చంద్రబాబు

తరచూ వివాదాల్లో చిక్కుకుంటున్న తిరువూరు ఎంఎల్‌ఎ కొలికపూడి శ్రీనివాసరావుతో సిఎం చంద్రబాబు మాట్లాడలేదు. కొలికపూడి నమస్కారం పెట్టి పలకరించినా చంద్రబాబు పట్టించుకోలేదు. చూసీచూడనట్లుగా ముందుకు సాగారు. పక్కనే ఉన్న టిడిపి, ఇతర పార్టీల నేతలు కూడా ముందుకు రావడంతో కొలికపూడి వెనక్కి వెళ్లిపోయారు. మరోవైపు ప్రజావేదికలో కూడా కొలికపూడికి అవకాశం దక్కలేదు. చంద్రబాబు సెక్యూరిటీ ఆయనను దూరంగా పంపినట్లు తెలిసింది. కొలికపూడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రకటన చేయటం, ఎంఎల్‌ఎ పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించటం పట్ల సిఎం చంద్రబాబు సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం.

గురుకుల పాఠశాల, వసతి గృహం విద్యార్థులతో ముచ్చట

సిఎం చంద్రబాబు ముప్పాళ్లలో గురుకుల పాఠశాలకు వెళ్లారు. అక్కడి విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. పాఠశాలలో కలియదిరిగారు. వంటశాల, భోజనశాలలో పరిశుభ్రతను పరిశీలించారు. కోడిగుడ్లు, బియ్యం, కూరగాయలు, సరుకుల నాణ్యతను పరిశీలించారు. భోజనం రుచిగా, నాణ్యతతో అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను ప్రశ్నించారు. వసతులు పరిశీలించారు. అనంతరం డార్మెటరీని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి కాఫీ తాగారు. గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని సిఎం చెప్పారు. నిరుపేద కుటుంబాల పిల్లలను ఆదుకోవాలని మార్గదర్శులకు సూచించారు. అనంతరం బాలికల గురుకుల సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులనుతో మాట్లాడారు. ముప్పాళ్లలో గ్రామంలో 41 పేద కుటుంబాలు ఉన్నట్లు గుర్తించామన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, గొప్ప సంఘసంస్కర్త, రాజకీయ వేత్త బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ పేదవర్గాల సంక్షేమానికి ఎంతో కృషిచేశారని, విలువలతో కూడిన రాజకీయ జీవితం గడిపా రన్నారు. అంతటి మహా నీయుని జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తి గా తీసు కోవాల న్నారు. సమాజం లో అంటరానితనం, కులవివక్షను రూపు మాపేందుకు కృషిచేశారని, ఆయన చేసిన సేవలను ప్రజలలోనికి తీసుకువెళ్ళాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ అందించిన స్ఫూర్తితో సమాజాభివృద్ధికి, దేశాభివృద్ధికి నేటి యువత కృషిచేయాలన్నారు.

టిడిపికి ముస్లిం మైనారిటీ నేత రాజీనామా

ప్రజాశక్తి - విజయవాడ : వక్ఫ్ చట్ట సవరణకు అనుకూలంగా టిడిపి ఓటు వేయడాన్ని నిరసిస్తూ శనివారం టిడిపి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ మైనారిటీ నాయకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వాజిద్ ఖాన్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. సిఎం చంద్రబాబు గొప్ప పరిపాలన దక్షతను నమ్మి, టిడిపి కోసం ఎంపి కేశినేని శివనాథ్ కృషిని చూసి తాను స్ఫూర్తి పొంది టిడిపిలోకి వచ్చానని, పార్టీ గెలుపుకోసం తన వంతు కృషి చేశానని తెలిపారు. అయితే ఇటీవల కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన వక్ఫ్‌బోర్డు చట్ట సవరణకు అనుకూలంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి పూర్తి మద్దతు పలకడాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.

30 వరకు ఇంటి, ఖాళీ స్థలాల పన్నుపై 5 శాతం రాయితీ

ప్రజాశక్తి - విజయవాడ : ఇంటి, ఖాళీ స్థలాల పన్నుపై ఐదు శాతం రాయితీ కొనసాగుతుందని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నులను ముందస్తుగా చెల్లించిన ప్రజలకు ఈ రాయితీ వర్తిస్తుందని తెలిపారు. 2025-26లో మొదటి, రెండో అర్ధ సంవత్సరాల ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్నును ఏకమొత్తంలో చెల్లిస్తే ఐదు శాతం రాయితీ వర్తిస్తుందని తెలిపారు. ఈఅవకాశం ఈనెల ఏప్రిల్ 30వ తేదీ వరకు మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, ముందస్తుగా పన్నులు చెల్లించి రాయితీ పొందాలని కమిషనర్ ధ్యానచంద్ర

ప్రైవేటుకు బీచ్ భూములు

● పర్యాటకం అభివృద్ధి పేరుతో కట్టబెట్టే యత్నం ● మంగినపూడి, హంసలదీవి బీచ్‌ల్లో సౌకర్యాలు నిల్

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

బీచ్ భూములను ప్రైవేటుకు కట్టబెట్టే ప్రయత్నం ప్రారంభమైంది. ఒకపక్క పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేస్తామని ప్రభుత్వాలు చెబుతున్న మాటలు ఆచరణకు నోచుకోవడం లేదు. గత కొన్నేళ్లుగా కృష్ణాజిల్లాలోని రెండు కీలక బీచ్‌ల అభివృద్ధికి కనీసం నిధులు విడుదల చేయకపోవడం, బీచ్‌ల వద్దకు నేరుగా బస్సు సౌకర్యం లేకపోవడం సమస్యగా మారింది. వీటికితోడు బీచ్‌ల్లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో పర్యాటకులు సంఖ్య నామమాత్రంగానే ఉంటోంది. ఈక్రమంలోనే తాజాగా పబ్లిక్ ప్రయివేటు పీపుల్స్ పార్టనర్‌షిప్ (పిపిపిపి)లో భాగంగా మంగినపూడి బీచ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే పేరుతో సమగ్ర ప్రణాళికలు(డిపిఆర్)కు కసరత్తు చేయడం, మరోపక్క ఇక్కడ వేసవి సెలవుల్లో పర్యాటకులకు ఆటవిడుపుకు బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తామని చెప్పడం చర్చనీయాంశమైంది. మంగినపూడి బీచ్ భూములు 150 ఎకరాలు ప్రయివేటు సంస్థల పరమవుతాయనే చర్చ సాగుతోంది.

ప్రయివేటుకు బీచ్ భూములు !

కృష్ణాజిల్లాలో 111 కిలోమీటర్లకుపైగా సముద్రతీర ప్రాంతం ఉంది. మచిలీపట్నం మండలం మంగినపూడి, కోడూరు మండలం హంసలదీవిలో బీచ్‌లు ఒకింత పర్యాటకులు రాకపోకలు సాగించేందుకు అనుకూలంగా ఉన్నాయి. అయితే ఈ బీచ్‌లకు వెళ్లేందుకు ప్రజా రవాణా వ్యవస్థ లేకుండాపోయింది. దీంతో

మంగినపూడి బీచ్



మంగినపూడి బీచ్

పర్యాటకులు వ్యక్తిగత వాహనాలను, ప్రయివేటు ట్రావెల్స్‌ను, ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోంది. ప్రభుత్వాలు నిధులు విడుదల చేయకపోవడంతో కనీస వసతులు ఈ బీచ్‌ల్లో కరువయ్యాయి. ఉప్పునీటి సముద్రస్నానం చేసిన వారు తిరిగి మంచినీరులో స్నానం చేసి దుస్తులు మార్చుకోవడానికి అనుకూలంగా గదులు లేవు. పర్యాటకులను ఆకట్టుకునేందుకు వాటర్‌స్పోర్ట్స్, ఎడ్వంచర్ స్పోర్ట్సు ఏర్పాటు చేయలేదు. పర్యాటకులు విశ్రాంతి తీసుకోవడానికి, ఒకటి రెండు రోజులు ఉండటానికి వీలుగా సమీపంలో రిసార్టులు లేకపోవడం సమస్యగా ఉంది. మంగినపూడి బీచ్‌కు వారంతాల్లో (శని, ఆది) సెలవు రోజుల్లో రోజుకు సుమారు ఏడు వేల మంది, ఇతర రోజుల్లో రోజుకు 1200 మంది వస్తుంటారు. నెలలో సగటున పర్యాటకుల సంఖ్య 70 వేల మంది సందర్శిస్తున్నారు. ఈ బీచ్ అభివృద్ధికి అవసరమైన నిధులు ఇవ్వని ప్రభుత్వం తాజాగా పిపిపిపి జపం జపిస్తోంది. పిపిలో రూ.150 కోట్లతో రిసార్టులు, హోటళ్లు, జలక్రీడలు, ఇతర మౌలిక వసతులు కల్పించనున్నట్లు ప్రచారం చేస్తోంది. ఈ క్రమంలోనే 150 ఎకరాల బీచ్ భూములను కార్పొరేట్, ప్రయివేటు సంస్థలకు అప్పగిస్తారనే ఊహాగానాలు జోరందుకున్నాయి. బీచ్ సందర్శన, దుస్తులు మార్చుకునే గదులు ఇతరత్రా సౌకర్యాలు సమకూర్చే పేరుతో ప్రయివేటు సంస్థలు ప్రతి సేవకు ఖరీదు కట్టి పర్యాటకుల నుంచి వసూలు చేస్తాయి. బీచ్ పర్యాటకం ఖరీదైనదిగా మారి పేదలు, సామాన్యులకు భారంగా మారే పరిస్థితి ఏర్పడుతుంది.

బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - విస్సన్నపేట

ఎన్‌టిఆర్ జిల్లా విసన్నపేట మండలం తాతకుంట్ల గ్రామం పేరాబత్తుల దళితవాడ ముఖ ద్వారం ప్రధాన రహదారి వద్ద బాబు జగజ్జీవన్ రావ్ విగ్రహానికి శనివారం శంకుస్థాపన జరిగింది. ముందుగా బాబు జగజ్జీవన్ రావ్ 117వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం విగ్రహ దాత గ్రామ ప్రముఖులు, టిడిపి సీనియర్ నాయకులు ప్రముఖ కాంట్రాక్టర్ డాక్టర్ ఎన్‌టి.వెంకటేశ్వరరావు (బాబు), స్థలదాతలు గోళ్ళ గురునాథం అనుమోలు శివబాజీ కాజా శ్రీనివాసరావు చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. అనంతరం డాక్టర్ ఎన్‌టి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ విగ్రహ ఏర్పాటు రెండు నెలల్లోనే పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వల్లభనేని గిరి బాబు (ఎన్ఆర్ఐ) నెక్కళపు వెంకటేశ్వరరావు (బద్దే), శ్రీనివాస రావు (డాబా శ్రీను) రాయల సుబ్బారావు కవులూరి రాజా పాల్గొన్నారు. సిపిఎం మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు, రైతు సంఘం నాయకులు గద్దల రామకృష్ణ గ్రామ సర్పంచ్ ప్రొద్దుటూరు వెంకటేశ్వరరావు, టిడిపి గ్రామ అధ్యక్షులు మేడ రాజశేఖర్, జనసేన గ్రామ అధ్యక్షుడు పరస సతీష్ కుమార్ పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్‌కు ఎంపి శివనాథ్ నివాళి

ప్రజాశక్తి-విజయవాడ

శిఖామణి సెంటర్‌లో శనివారం నిర్వహించిన బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కులరహిత సమాజం కోసం పోరాడిన జగ్జీవన్ రామ్ స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వేదికలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

ఉపకరణాల పంపిణీలో సిఎం చంద్రబాబు

సిఎం వరాలు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. నందిగామలో తాగునీటి శాశ్వత పరిష్కారానికి రూ.88 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పత్తి, మిర్చి పంటలకు కనీస గిట్టుబాటు ధర కల్పిస్తామని తెలిపారు. నందిగామలో రహదారులను అభివృద్ధి చేస్తామన్నారు. ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య సిఎం దష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. వీటిపై సిఎం సానుకూలంగా స్పందించారు. అనంతరం మార్గదర్శి గోగినేని రవిచంద్రను సన్మానించారు.

స్వాగతం పలికిన మంత్రులు

ముందుగా ముప్పాళ్లలో హెలికాప్టర్ దిగిన సిఎం చంద్రబాబుకు పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్, మంత్రి కొల్లు రవీంద్ర, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట, మైలవరం, తిరువూరు ఎంఎల్ఎలు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), వసంత కష్ణ ప్రసాద్, కొలికపూడి శ్రీనివాసరావు, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, మాజీ మంత్రులు నెట్టెం రఘురాం, దేవినేని ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహం విద్యార్థులతో కరచాలనం

జగ్జీవన్ రామ్‌కు భారతరత్న ఇవ్వాలి : ఎపిడిజెఎస్

ప్రజాశక్తి - విజయవాడ

భారత ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ జయంతి కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ దళిత జాగతి సేన (ఎపిడిజజెస్) ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగినది. తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల వారి హక్కుల కోసం, సమాజంలో వారికి తగిన గుర్తింపు కోసం కషి చేసిన బడుగు, బలహీనవర్గాల అగ్రనాయకులైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్ కృషి చేశారన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు,బలహీన వర్గాల సముద్ధరణ కోసం, సమాజంలో విప్లవాత్మక మార్పుల కోసం పునాదులు వేస్తే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశంలో కుల వివక్ష నిర్మూలన కోసం పోరాడారని ఆయన చదువుకు నోచుకోని కులంలో పుట్టి స్వశక్తిపై ఎదిగిన మహనీయుడని, ఇంతపెద్ద దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించిన మహా జ్ఞాని అని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ బాల్యం నుంచి వివక్షతను ఎదుర్కొన్నారన్నారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లారన్నారు. 1946 లో పండిట్ నెహ్రూ నేతత్వంలో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంలో కార్మిక శాఖను నిర్వహించారని, అంబేద్కర్ మాట గౌరవించి రాజ్యాంగ సభలకు కీలక పాత్ర పోషించారన్నారు. స్వాతంత్రానంతరం 50 ఏళ్ల పాటు పార్లమెంటు సభ్యులుగా, 33 సంవత్సరాల పాటు మంత్రిగా అనేక శాఖలు నిర్వహించిన ఘనత ఆయనదన్నారు. తక్షణం ఆయనకు భారతరత్న ఇవ్వాలని కోరారు.

యరగొర్ల రామారావుకు అవార్డు ప్రమాదం

ప్రజాశక్తి- నందిగామ

హైదరాబాద్ అంబర్పేట్ సెంటర్ లైన్స్‌లో ఎన్‌టిఆర్ జిల్లా నందిగామకు చెందిన యరగొర్ల రామారావుకు అతి ఉత్కృష్ట సేవా పతకాన్ని పోలీస్ ఆఫీసర్ల చేతుల మీదుగా శనివారం అందజేశారు. గతంలో పెండింగ్‌లో ఉన్న పోలీస్ అవార్డులను శనివారం బాబు జగ్జీవన్ జయంతి కార్యక్రమంలో పలువురికి పోలీస్ సేవా అవార్డులను అందజేశారు.

కావలెను

ఎన్టీఆర్ జిల్లా, కృష్ణ వెన్నెల మహిళా సొసైటీ నందిగామ CBO సంస్థ లో ORW గా పని చేయుటకు అభ్యర్థులు కావలెను.
అర్హత: కమ్యూనిటీ కి 10 క్లాస్, నాన్ కమ్యూనిటీ కి డిగ్రీ.
చివరి తేదీ : 09-04-2025
ఫోన్ నెంబర్ :9398581299

దస్తావేజులు పోయినవి

2382 నంబర్ గల పొలం దస్తావేజులు పోయినవి. ఎవరికైనా దొరికినచో దయచేసి ఈ క్రింది వారికి తెలియపరచగలరు.
చంద్ర విద్యాసాగర్
సెల్ నెంబర్. 6303361775

CHANGE OF NAME

I (OLD NAME) **REDDIPALLI SIVA PARVATHA**. mother of. No 16127471P SPR **REDDIPALLI SRIKANTH** Residing at 77-37-6 Ajith singh nagar, payakapuram, Vijayawada 520015. ANDHRA PRADESH state.
(New name) Have changed my name to **REDDIPALLI SHIVA PARVATHI**, Vide Affidavit dated 02/04/2025. Sworn before notary. VIJAYAWADA

CHANGE OF NAME

I, **N.V.A.S.R.Sri Chaitanya S/o Dhanukonda Prabhakar,** R/o D.No. 15/265-1, Satyanarayana puram, Gudivada-521301, Krishna dist. A.P.
My name is **DHANUKONDA NAGA VENKATA AYYAPPA SAI RAMA SRI CHAITANYA**. It is too long. It is inconvenient to type my name in the application forms and data base forms. I intended to change my name **DHANUKONDA SRI CHAITANYA (New Name)** instead of **DHANUKONDA NAGA VENKATA AYYAPPA SAI RAMA SRI CHAITANYA.**

మహారాజశ్రీ 14వ అదనపు జిల్లా జడ్జి మరియు అదనపు ఫ్యామిలీ కోర్టు, విజయవాడ
E.P.No. 13/2019 in I.A.No.896/2016 in H.M.O.P.No.655/2016

Between :
1. Kotari Rajya Lakshmi
2. Kotari Jyothirmayi,
3. Kotari Sri Harsha Stalin Mallikharjuna Rao the 3rd DHR is minor, rep.by his mother and natural guardian,

Kotari Rajya Lakshmi, W/o. Srinivasa Rao, R/o. Vijayawada .... Petitioners / D.H.R's
Vs
Kotari Srinivasa Rao, S/o. Sairam, Hindu, Age 48 yrs, R/o. Vijayawada-01
.... Respondent/J.D.R.

To,
Kotari Srinivasa Rao, S/o. Sairam, R/o. D.No. 10-11-15, Kanchanapallivari Street, One Town, Mallikharjuna peta, Vijayawada - 520001.

పై నంబరు ఇ.పి.లో డి.హెచ్.ఆర్.కు జెడిఆర్ ఇవ్వవలసిన ఇంటిరమ్ మెయింటినెన్స్ కింద జెడిఆర్. తాలూకు ఇస్తేహరు (షెడ్యూలు) దాఖలా ఆస్తిని పై కోర్టువారు వేలమును ది. 21-4-2025 నాడు ఉ॥ 10.30 ని॥ల నుండి జరుపబడును.కావున సదరు ఆస్తిని వేలము పాటలో పాల్గొని కొనుగోలు చేయుటకు ఆసక్తిగలవారు ఎవరైనను శ్రీ కోర్టువారు జరుపబడు వేలంపాటలో పాల్గొనవలెను. కృష్ణాజిల్లా (ప్రస్తుతం ఎన్‌టిఆర్ జిల్లా) విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు వారి యిలాకా, గాంధీనగర్, విజయవాడ సబ్ రిజిస్ట్రార్ దాఖలా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మల్లిఖార్జునపేట, బ్రాహ్మణ వీధి, వన్‌టౌన్‌లోని రెవిన్యూ వార్డు నెం.1, బ్లాక్ నెం.12, ఎన్.టి.యస్.నెం. 1377, పాత మున్సిపల్ వార్డు నెం. 3,, అసిస్మెంట్ నెం. 2028, దాఖలా, డోర్ నెం. 10-11-15కి హద్దులు: తూర్పు: మున్సిపల్ వీధి, దక్షిణం: బంగారయ్య మఠం, పడమర : కొంతభాగం బంగారయ్య మఠం మరియు కొండ, ఉత్తరం: కొఠారి సీతామహాలక్ష్మి గారి ఆస్తి.

పై నాలుగు హద్దుల మధ్య మొత్తం 99.20 చ॥గ॥ (లేక) 82.99 చ.మీ.లలో నిర్మించబడిన పాత ఆర్.సి.సి. బిల్డింగ్, గ్రౌండ్ 1వ ఫ్లోర్ మరియు 2వ ఫ్లోర్లతో అమర్చబడిన Electrical Fittings మున్సిపల్ నీటి కుళాయి పంపు మరియు యావత్తు ఇజ్‌మెంట్ హక్కులతో సహా...
(**నోట్:** షెడ్యూలు ఆస్తిలో ఉన్న కట్టడములు జీర్ణావస్తలో కలవు)
డిహెచ్ఆర్స్ విలువ రూ.10,00,000/-
కోర్టువారి విలువ: రూ. 16,00,000/-
వేలము జరుగు తేదీ : 21-04-2025

కె.వి. రత్నాకర్, అడ్వకేట్,
బెజవాడ బార్ అసోసియేషన్, విజయవాడ.
సెల్ :9849135012, 9963835391

'సిద్ధార్థ'లో శ్రీరామ సంకీర్తనలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠం (సిద్ధార్థ అకాడమి సాంస్కతిక సంస్థ) శనివారం సిద్ధార్థ ఆడిటోరియంలో శ్రీరామనవమి సందర్భంగా శనివారం 'రామ నామ భజరే' కార్యక్రమం నిర్వహించారు. పిబి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎంబిఎ విద్యార్థిని ఎస్.వాగ్దేవి, సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (డీమ్డ్ వర్సిటీ) ఎంబిఎ విద్యార్థిని పి.నాగ పూజిత, విఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజి విద్యార్థినులు జైత్రీ, కె.ఎస్.ఎన్.గౌరీశరణ్య, పివిపి సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థినులు కె.తిలకవతి, పి.వి.ఆర్.బి. చిన్మయి, డాక్టర్స్ సుధ అండ్ నాగేశ్వరరావు, డెంటల్ కాలేజీ విద్యార్థిని గండూరి లక్ష్మీహర్షితలతో పాటు కర్ణాటక సంగీత గురువులు మల్లాది రవికుమార్, మోదుమూడి సుధాకర్, గండూరి శ్రీనివాసమూర్తి, పోపూరి గౌరీనాథ్ శిష్యులు 14 మంది త్యాగరాజస్వామి, భక్త రామదాస విరచిత శ్రీరామ సంకీర్తనలను ఆలపించారు. వీరికి వయోలిన్‌పై సుబ్రహ్మణ్యేశ్వర రాజు, మదంగంపై పోపూరి శ్రీరామ చరణ్ సహకరించారు. కళాపీఠం అధ్యక్షులు పాలడుగు లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు వెల్లంకి నాగభూషణం, ప్రధాన కార్యదర్శి నిమ్మగడ్డ లలిత ప్రసాద్, కార్యదర్శి బివిఎస్ ప్రకాష్ తొలుత సీతారాముల చిత్రపటానికి పుష్పార్చన చేశారు. అనంతరం మోదుమూడి సుధాకర్, సమన్వయకర్త పోపూరి గౌరీనాథ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ రమణ, గాయకులు 21 మందిని కళాపీఠం పక్షాన సత్కరించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రం చేస్తున్న విద్యార్థినులు

పరిసరాల పరిశుభ్రత

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : క్షేత్రస్థాయి అధ్యయనంలో భాగంగా ఆచార్య ఎన్జీరంగా యూనివర్సిటీ ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం విద్యార్థులు మోపిదేవి మండలం రావివారిపాలెంలో శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలు పిచ్చి మొక్కలు తొలగించి ప్రభుత్వ వైద్యశాల, గ్రంథాలయం, రైతు సేవ కేంద్రం ప్రాంగణాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎం సంధ్య అపర్ణ తదితర అధ్యాపకులు స్వచ్ఛ కార్యక్రమాలను పర్యవేక్షించారు. భారతదేశ మాజీ ఉప ప్రధాని జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : నియోజకవర్గ పరిధిలోని 49 మంది లబ్ధిదారులకు రూ 21,65,837 ల సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ శనివారం పంపిణీ చేశారు. అవనిగడ్డ లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేసి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు నియోజకవర్గంలో 225 మంది లబ్ధిదారులకు రూ కోటి 68 లక్షల 49వేల 245 రూపాయ లు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, టిడిపి నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, ఘంటసాల ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, మోపిదేవి మండల టిడిపి అధ్యక్షులు జనార్దన్ రావు పాల్గొన్నారు

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - గుడివాడ : బిజెపి పట్టణాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ (ఆర్కె) ఆర్కే వారియర్స్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని శనివారం ఏర్పాటు చేశారు. స్థానిక టిడ్కో కాలనీలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని హిందూ, ముస్లీం, క్రిస్టియన్ మత పెద్దల చేతుల మీదుగా ప్రారంభించారు. ఫుల్ గాస్పియల్ చర్చ్ పాస్టర్ అప్లికేట్ల జాషువా, మసీదు ఇమామ్ హమీద్ బేగ్, రామాలయం పూజారి గంగాధర్ పాల్గొన్నారు.

చీరలు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఖలీల్ భాష 8 వర్ధంతి సందర్భంగా గుడ్లవల్లేరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, చిగురుపాటి దివ్యచౌదరి ఆధ్వర్యంలో ఏ.పీ.మూడా చైర్మన్ మట్ట ప్రసాద్ చేతుల మీదుగా 50 మంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అడుసుమిల్లి రామ్మోహన్, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ వైపిసి ప్రసాద్. గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి కుమార్ .పోలవరపు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : నిరుపేదలకు అండగా సేవా కార్యక్రమాలు ముమ్మరం చేస్తున్నామని గన్నవరం మాజీ ఏఎంసి చైర్మన్ పొట్లూరు బసవరావు అన్నారు. శనివారం గ్రామంలోని పలువురు నిరుపేదలకు రూ. 10 వేలు ఆర్థిక సహాయాలు ఉప సర్పంచ్ జాస్తి శ్రీధర్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. బసవరావు మాట్లాడుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందిన వారు పేదలను ఆదుకోవడానికి ముందుకు రావాలన్నారు. బాగా పేదరికంలో ఉన్న వారిని దత్తత తీసుకొని కొంతవరకు చేయూత అందిస్తే వారి జీవితాలు ముందుకు వెళ్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సొంటి కిషోర్, వార్డ్ మెంబర్ రత్తయ్య, మరీ దు రాంబాబు, సుబ్బారావు, పాల్గొన్నారు. అదేవిధంగా కేసరపల్లి శివారు వెంకట నరసింహపురంలో ఆంజనేయ స్వామి ఆలయానికి 10,000 అందించారు.

పేదలకు నగదు అందిస్తున్న శ్రీధర్ బాబు

చెక్కు అందిస్తున్న ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకట్రావు

ప్రమాద బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం) : బాపులపాడు మండలం, ఏ.సీతారామపురంకు చెందిన టీడీపీ కార్యకర్త జంపన వెంకటేశ్వరరావు (69) ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృతిచెందగా ఆయనకు తెలుగుదేశం పార్టీ ప్రమాద బీమా నుండి రూ 5 లక్షలు మంజూరు చేశారు. శనివారం ఎమ్మెల్యే యార్లగడ్డ చేతుల మీదుగా చెక్కును పంపిణీ చేశారు. టిడిపి సభ్యత్వం కలిగి ఉన్న జంపన వెంకటేశ్వరరావు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయనకు ప్రమాద బీమా సౌకర్యం వర్తించగా చెక్కును జంపన వెంకటేశ్వరరావు సతీమణి జంపన వెంకటేశ్వరమ్మ, కుమారుడు జంపన హరికృష్ణలకు ఎంఎల్ఎ యార్లగడ్డ అందించారు. బాపులపాడు మండల టిడిపి అధ్యక్షులు దయ్యాల రాజేశ్వరరావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పట్టా సురేష్, ఏ సీతారాంపురం గ్రామ టిడిపి అధ్యక్షులు నక్కా ప్రసాద్ పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సేవలో విశ్రాంత ఐఎఎస్ అధికారి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని పూర్వపు కష్ణాజిల్లా రిటైర్డ్ కలెక్టర్ లక్ష్మీకాంతం దంపతులు శనివారం దర్శించుకున్నారు. అర్చకులు, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. నాగపుట్టలో పాలుపోసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ డిప్యూటీ కమిషనర్

కార్యనిర్వహణ అధికారి దాసరి శ్రీరామ్ వరప్రసాదరావు స్వామివారి చిత్ర పటాన్ని, తీర్థ ప్రసాదాలు అందజేశారు

మూడువేల మందికి అన్నసమారాధన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : శ్రీ విజయ కనకదుర్గా సమేత మల్లేశ్వరస్వామి 13వ వార్షికోత్సవం సందర్భంగా పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మూడువేల మంది భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. మచిలీపట్నం మండలంలోని పోతేపల్లి లో ఉన్న ఆలయంలో ప్రతి నెల మొదటి వారం అన్నసమారాధన జరుగుతుందని ఆలయ ధర్మకర్త కాగిత ఏడుకొండలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సి.ఎల్ వెంకటరావు ఆధ్వర్యంలో గుడ్లవల్లేరులోని జన్మభూమి మెడికల్ క్యాంపులో శనివారం వందలాది మంది రోగులకు వివిధ రుగ్మతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఏలూరు సెయింట్ జోసెఫ్ డెంటల్ వారి వైద్యులు రోగులకు దంత వైద్య పరీక్షలు చేశారు. విజయవాడ సివిఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి వైద్యులు రోగులకు గుండె పరీక్షలు చేశారు. మచిలీపట్నం నాగమణి రెటీనా ఇన్స్టిట్యూట్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వైద్యులు డాక్టర్ పవన్ కుమార్ గొరిపర్తి వైద్య బందంచే నేత్ర వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి కళ్ళజోళకు సిఫారసు చేశారు. అవసరమైన రోగులకు ఉచిత మందులు పంపిణీ చేపట్టారు. అలాగే ఆదివారం విజయవాడ కామినేని హాస్పిటల్ వారు, హెూమియో వైద్యులు, ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వారు తమ వైద్య శిబిరంలో వైద్య సేవలు అందించనున్నారని డాక్టర్ వెంకటరావు పేర్కొన్నారు.

మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి : కుట్టు శిక్షణ పొందిన మహిళలు మార్కెట్ ట్రెండ్ కు అనుగుణంగా మోడల్స్ నేర్చుకుని నైపుణ్యం పెంచుకోవాలని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ సూచించారు. శనివారం చల్లపల్లి మండలం పురిటిగడ్డలోని ఐవిఎం ట్రస్ట్ కార్యాలయంలో నిరుపేద మహిళలకు ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. వక్కలగడ్డలో కమలానెహ్రూ మహిళా మండలి లో ఉచిత కుట్టు శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన 30 మంది మహిళలు, యువతులకు ఐవీఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.లక్షా 80 వేల వ్యయంతో దాతలు డాక్టర్ వేములపల్లి సురేష్ - రోజా దంపతుల ఆర్థిక సహాయంతో బుద్ధప్రసాద్ కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా సమాజంలోని పేదల అవసరాలు గుర్తించి సహాయం అందిస్తున్న ఐవీఎం నిర్వాహకులు డాక్టర్ వేములపల్లి సురేష్ - రోజా దంపతుల సేవలు అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు నాదెళ్ల ఫణి, కమలా నెహ్రూ మహిళా మండలి అధ్యక్షురాలు మల్లుపెద్ది రాణి కుమారి పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు అందిస్తున్న దృశ్యం

యువకుడు మృతి

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండలంలోని లింగారెడ్డిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో గల నక్కవానిదారి గ్రామానికి చెందిన జరుగు లక్ష్మీ వర్ధన్ (22) అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. కంచికచర్ల నిక్ కాలేజీలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న లక్ష్మీవర్ధన్ ఏప్రిల్ మూడవ తారీకు తన పుట్టినరోజు సందర్భంగా రెండవ తారీకు కాలేజీ నుంచి స్వగ్రామమైన నక్కవానిదారి గ్రామంలోని ఇంటికి వచ్చాడు. 2వ తారీకు అర్ధరాత్రి నుంచి ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో అతని తల్లిదండ్రులు కోడూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపెట్టిన కోడూరు పోలీసులు శనివారం ఉదయం 11 గంటలకు పాత ఉపకాలి మడ అడవుల మధ్య లో చెట్టుకి ఉరి వేసుకుని మతదేహం ఉన్నట్లు సమాచారం రావడంతో అక్కడకు వెళ్లారు. ఉరి వేసుకుని ఉన్న మతదేహం లక్ష్మీ వర్ధన్ గా పోలీసులు గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోడూరు ఎస్సై చాణిక్య తెలిపారు.

నాలుగు పూరిళ్లు దగ్ధం

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మోపిదేవి నుంచి అవనిగడ్డ వెళ్లే మార్గంలో రోడ్డు పక్కనే ఉన్న నాలుగు పూరిల్లు శనివారం మధ్యాహ్నం తర్వాత అగ్నిప్రమాదం సంభవించి పూర్తిగా కాలిపోయాయి. అవనిగడ్డ అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు అర్పి 4 లక్షల 80000 నష్టం సంభవించినట్లు అంచనా వేశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాద సంభవించిందని, వరుసగా ఇల్లు ఉండటంతో అగ్నికి అన్ని ఆహుతైనట్లు బాధితులు వాపోతున్నారు. బాధితులకు మోపిదేవి తహసిల్దార్ మేడపాటి శ్రీవిద్య ఆదేశాల మేరకు ఒక్కొక్కరికి 25 కేజీల బియ్యం కూరగాయలు రెవిన్యూ ఇన్స్పెక్టర్ మోపిదేవి శ్రీనివాసరావు సిబ్బంది అందజేశారు.

ఆటోలు స్వాధీనం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు సెంటర్, బస్టాండ్ ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా ఆటోలు పార్క్ చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించిన 8 ఆటోలను ఎస్ఐ సందీప్ సీజ్ చేసి, వారిపై కేసు నమోదు చేశారు. అదేవిధంగా లైసెన్స్ లేకుండా , సరైన నెంబర్ ప్లేట్ లేకుండా, త్రిబుల్ రైడింగ్ చేస్తున్న 12 బైకులను సీజ్ చేసి వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు దాహార్తి తీర్చడానికి కంకిపాడు పోలీస్ స్టేషన్ దగ్గరలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సిఐ జె. మురళీ కృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సందీప్, అదనపు ఎస్ఐ. తాతచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ ఎక్కి మహిళ హల్‌చల్

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి నారాయణరావు నగర్లో ఓ మహిళ వాటర్ ట్యాంక్ ఎక్కి దూకేందుకు ప్రయత్నించగా స్థానికులు, పోలీసులు ఆమెను సురక్షితంగా కాపాడి కిందకు దించారు. స్థానిక ముస్లిం యువతి వాటర్ ట్యాంక్ ఎక్కి ఏడుస్తూ నిలబడగా ఆమెను కాపాడేందుకు స్థానిక యువకులు ట్యాంక్ ఎక్కి మహిళను వచ్చేయాలని కోరారు. సమాచారం తెలుసుకున్న చల్లపల్లి సిఐ ఈశ్వరరావు అక్కడకు చేరుకుని ఏమైనా ఇబ్బందులు ఉంటే తనతో చెప్పాలని కోరారు. మహిళ తండ్రి సైతం ట్యాంక్ ఎక్కి వెనక్కు వచ్చేయాలని కోరినా ఆమె రాకపోవడంతో అందరూ కంగారుపడ్డారు. చివరకు సిఐ, స్థానిక యువకులు ఆమెను మాటల్లో పెట్టి కిందకు దించారు. కుటుంబ సమస్యలు ఉన్నట్లు మహిళ తెలిపింది.

ఉద్యానవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపి చిన్ని, ఎంఎల్ఎ గద్దె

ఉద్యానవనం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ : స్థానిక 10వ డివిజన్ మారుతీ కో- ఆపరేటివ్ కాలనీ రెండో రోడ్డులో రూ.45 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన అక్కినేని పూర్ణచంద్రరావు నగర పాలక సంస్థ ఉద్యానవనాన్ని ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కలిసి ప్రారంభించారు. అనంతరం డివిజన్‌లోని నిరుపేద కుటుంబానికి చెందిన జువ్వి రాముకు రూ.15 వేలు విలువ చేసే తోపుడు బండిని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో కొనుగోలు చేసి ఉచితంగా అందచేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కాలనీ వాసుల కోరిక మేరకు ఎమెల్యే గద్దె రామమోహన్, కార్పొరేటర్ అపర్ణ కలిసి నగర పాలక సంస్థ అధికారులతో మాట్లాడి పార్కు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయించారని అన్నారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ నగరాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్పొరేటర్ దేవినేని అపర్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కేఆర్.బాబు, ఎం.నాగేశ్వరరావు, మన్నే జయప్రకాష్, పీజీ తిలక్, కోనేరు బసవేశ్వరరావు, అక్కినేని అంజనా దేవి, తదితరులు పాల్గొన్నారు.

వివరాలు తెలుపుతున్న దేవస్థాన కమిటీ సభ్యులు

నేడు సీతారామస్వామి కళ్యాణం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీరామనవమి సందర్భంగా ఈనెల 6వ తేదీ జరుగునున్న కొత్తపేటలోని శ్రీ నగరాల సీతారామస్వామి కళ్యాణ మహోత్సవంలో విజయవాడ పశ్చిమ ఎంఎల్ఎ వై.సుజనా చౌదరి పాల్గొంటారని శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం కమిటీ కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు (పిసి) చెప్పారు. శనివారం రామాలయం కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూఈ ఆదివారం ఉదయం 11:30 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం ఉంటుందన్నారు. దాదాపు 101 సంవత్సరాల క్రితం కొత్తపేటలో ఈ రామాలయం నిర్మాణం జరిగిందని, భద్రాచలం రాముడి తరహాలోనే విగ్రహ రూపకల్పన జరిగిందని చెప్పారు. సమావేశంలో దేవస్థానం కమిటీ ఉపాధ్యక్షులు మరుపిళ్ళ సత్యనారాయణ, సహాయ కార్యదర్శి శీరం వెంకటరావు, సభ్యులు మజ్జి శ్రీనివాసరావు , తాతారావు తదితరులు పాల్గొన్నారు.

8న కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - వత్సవాయి : బిసి, ఒబిసి, వైశ్య, కమ్మ, కాపు కార్పొరేషన్లకు సంబంధించిన మండలంలోని దరఖాస్తుదారులకు 8న దరఖాస్తుల పరిశీలన ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్.రాంబాబు తెలిపారు. ప్రజాశక్తితో మాట్లాడుతూ దరఖాస్తుదారులు షెడ్యూల్ ప్రకారం హాజరుకావాలని కోరారు. ఉదయం 10 గంటలకు భీమవరం, మక్కపేట, చిన్న మోదుగు పల్లి, చిట్యాల, దేశ్ పాలెం, గోపినేనిపాలెం, కన్నె వేడు, ఇందుకుపల్లి, మంగళ్ళు, పెద మోదుగుపల్లి, రామచంద్రపురం, సింగవరం, గ్రామాలకు చెందిన వారికి ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు పోలంపల్లి, డబ్బాకుపల్లి, వత్సవాయి, పోచవరం, లింగాల, పెంట్యాల వారి గూడెం, ఆలూరుపాడు, వేమవరం, ఖమ్మంపాడు, మాచినేని పాలెం, కాకరవాయి, వేములనర్వ గ్రామాలకు చెందిన దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు.

విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా డోర్ స్టిక్కర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు ఛార్జీలు పెంచం తగ్గిస్తామని ఇచ్చిన మాట తప్పి సర్దుబాటు ఛార్జీల పేరుతో 16 వేల కోట్లు భారాలు వేయడం వెన్నుపోటు పొడవడం కాదా అని సిపిం పశ్చిమ నగర కార్యదర్శి బి.సత్యబాబు విమర్శించారు. సిపిఎం పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో మోటూరి హనుమంతరావు శ్రామిక భవన్లో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలపై లక్షాఇరవై వేల కోట్ల భారం పడుతుందని 25 సంవత్సరాలు ఈ భారం ఉంటుందని ముఖ్యమంత్రి శ్వేత పత్రం విడుదల చేసి మొసలి కన్నీరు కార్చారన్నారు. ఈ భారాలకు వ్యతిరేకంగా సిపిఎం ఇంటింటికి ప్రజలను చైతన్యవంతులు చేసే డోర్ స్టిక్కర్లను ఈ సందర్భంగా విడుదల చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె.సూరిబాబు, జి.ఆదిలక్ష్మి, నగర కమిటీ సభ్యులు జి.వెంకట్రావు, ఎస్.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డోర్ స్టిక్కర్లను విడుదల చేస్తున్న సత్యబాబు, తదితరులు

కమ్యూనికేషన్ స్కిల్స్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : తమ పాఠశాల విద్యార్థుల కమ్యూనికేషన్ స్కిల్స్, హ్యాండ్ రైటింగ్ స్కిల్స్ తెలియజేసేందుకే హ్యాండ్ రైటింగ్, స్పోకెన్ ఇంగ్లీష్ ఎక్స్పో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఫ్యూచర్ పాత్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ సెక్రటరీ, కరెస్పాండెంట్ మామిడి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ప్రతిభ కనబరిచారని ప్రశంసించారు. కార్పొరేట్ విద్యాసంస్థలే కాకుండా సాధారణ బడ్జెట్లో కూడా మంచి స్కూల్స్‌ను ఎంపిక చేసుకుని, అత్యుత్తమమైన విద్యను పిల్లలకు అందించవచ్చని సూచించారు. కేదారేశ్వరపేట మ్యాంగో మార్కెట్ వద్ద ఉన్న ఫ్యూచర్ పాత్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో శనివారం హ్యాండ్ రైటింగ్ అండ్ కమ్యూనికేషన్ స్కిల్స్ ఎక్స్ పో కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలు హ్యాండ్ రైటింగ్‌లో, స్పోకెన్ ఇంగ్లీష్ లో అత్యంత ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మామిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థుల ప్రతిభను తెలియజేసేందుకే ఈ ఎక్స్పో కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. హ్యాండ్ రైటింగ్ స్కిల్స్ విభాగంలో ఒకటో తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థుల హ్యాండ్ రైటింగ్ శాంపిల్స్‌ను ప్రదర్శన చేశామన్నారు. అదేవిధంగా వివిధ రంగాలలో ప్రతిభావంతులైన వారి సంతకాలను కూడా సేకరించి ప్రదర్శనలో ఉంచామన్నారు.

ప్రదర్శనల ద్వారా వారి ప్రతిభను చూపుతున్న విద్యార్థులు

క్రీస్తుపూర్వం నుండి నేటి వరకు భాష అభివృద్ధి చెందిన విధానాన్ని ప్రదర్శించామ న్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ లో భాగంగా స్పోకెన్ ఇంగ్లీష్ లో విద్యార్థుల ప్రదర్శనను ఏర్పాటు చేశామన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలోని నైపుణ్యతను వెలికి తీయవచ్చు అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను మంచి పాఠశాలల్లో చేర్పించి అత్యుత్తమైనటువంటి విద్యను అందించాలన్నారు. కార్పొరేట్ పాఠశాలలే కాకుండా సాధారణమైన బడ్జెట్ లో కూడా మంచి విద్య అందించే పాఠశాలలు ఉన్నాయన్నారు.

కంప్యూటర్ ద్వారా యువతకు మంచి భవిష్యత్తు : ఎంపి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : అమరావతి రాజధాని ప్రాంతంలో భాగమైన విజయవాడకు ఎన్నో ఉద్యోగావకాశాలు రాబోతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనల్లో 20 సంవత్సరాలు ముందుంటారు. 20 ఏళ్ల క్రితం ఐటి పరిశ్రమ అన్నారు. ఇప్పుడు ఆర్టిషియల్ ఇంటెల్ జెన్స్‌తో పాటు ఏదేశం ఆలోచించని విధంగా క్వాంటమ్ కంప్యూటరైజేషన్ గురించి ఆలోచిస్తున్నారు. ఫిజిక్స్‌ను కంప్యూటర్ తో జత చేయటమే ఈ క్వాంటమ్ కంప్యూటరింగ్ ముఖ్య ఉద్దేశం. భవిష్యత్తు అంతా క్వాంటమ్ కంప్యూటరింగ్ కాబోతుందని యువతకు మంచి భవిష్యత్తు ఉండబోతుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. శ్రీమతి తుమ్మలపల్లి అన్నపూర్ణమ్మ స్టూడెంట్ హోమ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం గాంధీనగర్‌లోని శారద కాలేజీలో 250 విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ప్రధానోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ప్రభత్వ విప్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు విద్యార్థులు స్కాలర్ షిప్స్ పంపిణీ చేశారు. అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను సభ్యాధక్షత వహించిన డాక్టర్ జంద్యాల శంకర్ సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ తను ఇంటర్ పరీక్షలు రాసిన శారద కాలేజీకి ముఖ్యఅతిథిగా రావటం ఎంతో ఆనందంగా వుందన్నారు. రాబోయే కాలమంతా క్వాంటమ్ కంప్యూటరింగ్‌తో నిండిపోతుందన్నారు.ఒక వ్యాక్సిన్ తయారు చేయటానికి రెండు సంవత్సరాలు పట్టే సమయాన్ని... ఈ క్వాంటమ్ కంప్యూటర్ ద్వారా పదిహేను నిమిషాల్లో తయారు చేసే అవకాశం ఉంటుందన్నారు. క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలు రాకపోతే బాధపడ్డొద్దని.. అవుట్ గోయింగ్ స్టూడెంట్స్‌కి ఎంటర్ ప్రెన్యూర్స్‌గా ఏ విధంగా తయారు కావాలో శిక్షణ ఇప్పిస్తామని అన్నారు. అవుట్ గోయింగ్ స్టూడెంట్స్‌కి అవసరమైతే ఎడ్యుకేషనల్ ఎనాలిసిస్ కన్సల్టెంట్ ను పంపిస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలు విద్యార్థలకు స్కాలర్ షిప్స్ అందిస్తున్న శ్రీమతి తుమ్మలపల్లి అన్నపూర్ణమ్మ స్టూడెంట్ హోమ్ ట్రస్ట్‌ను కొనియాడారు. ప్రభుత్వం బ్రాహ్మణులకు అందిస్తున్న సహకారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు డాక్టర్ జి.ఈశ్వర్, ఎం.సత్యనారాయణరావు, కార్యదర్శి జి.వి.యస్.యస్. రాఘవరావు, కోశాధికారి మోగులూరు శ్రీకష్ణ, కార్యవర్గ సభ్యులు యాబలూరు లోకనాథ శర్మ,జి.వి.యస్ చలపతిరావు, కొప్పరపు బలరామకష్ణమూర్తి, కుందా రామనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేస్తున్న ఎంపి చిన్ని, ఎంఎల్ఎ బొండా ఉమా

శ్రీరామనవమికి ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - వత్సవాయి : శ్రీరామనవమి ఉత్సవాలకు సంబంధించిన ఆలయాలు మండపాల వద్ద ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాలకు రంగులు వేసి ముస్తాబు చేశారు. ఎప్పటినుంచో సీతారామ కళ్యాణం చేస్తున్న మండపాలు వద్ద నవమి ఏర్పాట్లు చకచకా చేస్తున్నారు. తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలకు విగ్రహాలు సిద్ధం చేశారు.

7న కొండపల్లిలో మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని డాక్టర్ మోహన రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్, టీవీ చానల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 7న మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు కన్సల్టెంట్ సర్జన్ డాక్టర్ మామిడి సీతారామారావు, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ మామిడి రత్నమోహనరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరాన్ని కొండపల్లి పురపాలక కమిషనర్ బి.రమ్యకీర్తన, ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎ.చంద్రశేఖర్ ప్రారంభిస్తారని చెప్పారు. బ్లడ్ షుగర్, సీరంక్రియాటినిన్, బోన్ డెన్సిటోమెట్రీ (ఎముకల్లో సాంద్రత), కార్డియాలజిస్టు పరీక్ష, ఈసీజీ, ఎకో పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు.

లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిమెంట్ బల్లలు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సిమెంట్ బల్లలు ఏర్పాటు

ప్రజాశక్తి - మైలవరం : లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో స్థానిక బాబు జగ్జీవన్ రావ్, అంబేద్కర్ విగ్రహాల వద్ద ప్రజల సౌకర్యార్థం కూర్చునేందుకు సిమెంట్ బల్లలను శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ మైలవరం జెడ్ సి జాస్తి వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం అధ్యక్షులు తిరుమల శెట్టి శ్రీధర్, ట్రెజరర్ నాగభూషణం, లైన్స్ మెంబర్లు తాడేపల్లి వెంకటేశ్వరరావు, ఏ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పలువురికి పరామర్శ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన బాసిపోగు రత్నమ్మ, తోట వెంకట నరసమ్మ, కొరగుంట్ల లక్ష్మారెడ్డి ఇటీవలే కాలంలో అనారోగ్య కారణంగా మరణించారు. శుక్రవారం రాత్రి వారి నివాసాలకు నియోజక వర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చిల్లకల్లుకు చెందిన ముత్యాలు అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించారు.

ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన మహేశ్వరిదేవి

• మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు

మహేశ్వరి దేవి దంపతులను సన్మానిస్తున్న లక్ష్మణరావు,తదితరులు

ప్రజాశక్తి-గన్నవరం : అంకిత భావంతో పనిచేయడం ద్వారా ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన వారిలో మహేశ్వరి దేవి ఒకరిని చెప్పడంలో అతిశయోక్తి లేదని మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు అన్నారు. ఆత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీచర్‌గా పని చేస్తూ ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా యు. మహేశ్వరి దేవి అభినందన కార్యక్రమం శనివారం గన్నవరం రాయనగర్ కళ్యాణ మండపంలో అత్యంత వైభవంగా జరిగింది. అభినందన సభకు మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరావు అధ్యక్షత వహించారు. మాజీ ఎమ్మెల్సీ కేఎస్. లక్ష్మణ రావు, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జె.లెనిన్ బాబు, యుటిఎఫ్ కోశాధికారి మరీదు వరప్రసాద్, ఉంగుటూరు ఎంఈఓ సాంబశి వరావు, బాలోత్సవం నాయకులు గన్నె వెంకట్రావు, కర్రా వరప్రసాద్, సామాజిక వేత్త డాక్టర్ మద్దుకూరి విజయ్ కుమార్, గన్నవరం బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం.ఝాన్సీ లక్ష్మి, ఆత్కూరు జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం కెవిబికే. సుధాకర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు, గన్నవరం మండలం నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, పిల్లల తల్లిదండ్రులు, మహిళా ఉపాధ్యాయులు మహేశ్వరి దేవి దంపతులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు మెమొంటోతో సత్కరించారు. అనంతరం లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత పిల్లల తల్లిదండ్రుల పైన, ఉపాధ్యాయుల పైన ఉందన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. వారి సమస్యలను పరిష్కరించడంలో ఇంకా సాచివేత ధోరణి సాగుతుందన్నారు. అయితే ప్రభుత్వ పాఠశాలలో సుదీర్ఘకాలం పాటు పనిచేసే పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దిన మహేశ్వరి దేవి లాంటి టీచర్లు ఈ సమాజానికి కావాలన్నారు. గుడివాడ డివైఈవో కె రవికుమార్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మనోహర్ కుమార్, జిల్లా అధ్యక్షులు యం.డి షౌకత్ హుస్సేన్, జిల్లా గౌరవాధ్యక్షులు జె. లెనిన్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. కనకారావు, యుటిఎఫ్ నాయకులు గొల్లనపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం జగదీశ్వరరావు కార్యక్రమ సంధాన కర్తగా వ్యవహరించారు.

సిఎస్‌ను కలిసిన కెయు ఉపకులపతి

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయా నంద్‌ని కృష్ణా విశ్వవిద్యా లయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ మర్యాద పూర్వకంగా కలిసారు. శనివారం వెలగ పూడి సచివాలయంలో ఆయనను కలిసి విశ్వవిద్యా లయం అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. భవి ష్యత్ లో విశ్వవిద్యాలయ అభివద్ధికి సహకారాన్ని అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమొక్క అందించి సత్కరించారు.

కెయులో సమాచార కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : పిజి కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కి దరఖాస్తు చేసుకునే విద్యార్థుల కోసం కష్ణా విశ్వవిద్యాలయంలో సమాచార కేంద్రం ను ఏర్పాటు చేస్తున్నట్లు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డా ఎల్. సుశీల తెలిపారు. పిజి సెట్ 2025 కు సంబంధించిన నోటిఫికేషన్ ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నెల 2 నుండి 30 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేసారు. డిగ్రీ పూర్తి చేసిన వారి తో పాటు ప్రస్తుతం డిగ్రీ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. కష్ణా విశ్వవిద్యాలయం లో ప్రవేశం పొందాలి అనుకున్న వారు పిజి సెట్‌లో అర్హత సాధించాలన్నారు.కష్ణా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ లో ఎంఎ ఇంగ్లీష్ విభాగంలో 33 సీట్లు, ఎంకామ్ విభాగంలో 44 సీట్లు, ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ విభాగం లో 40 సీట్లు,ఎమ్మెస్సీ అనలిటికల్ కెమిస్ట్రీ విభాగం 40 సీట్లు, ఎమ్మెస్సీ గణిత శాస్త్ర విభాగం లో 33 సీట్లు,ఎమ్మెస్సీ భౌతిక శాస్త్ర విభాగంలో 33 సీట్లు, ఎమ్మెస్సీ బోటనీ విభాగం లో 33 సీట్లు,ఎమ్మెస్సీ జువాలజి విభాగంలో 33 సీట్లు,ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ విభాగం లో 33 సీట్లు,ఎంబిఏ లో 66 సీట్లు, ఎంసిఏ లో 66 సీట్లు అందుబాటులో ఉన్నాయని, ఈ అవకాశాన్ని ఈ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిజి సెట్ ప్రవేశ పరీక్షకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకుని పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి పూర్తిగా ఫీజ్ రీయింబర్స్మెంట్ వర్తిస్తుందని తెలియచేశారు. ఆసక్తి గల వారు విశ్వవిద్యాలయ లో ఏర్పాటు చేసిన సమాచార కేంద్రం లో సంప్రదించి వివరాలు పొందవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులకు పతకాలు అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జాతీయ విద్యా విధానం 2020 అమలు ద్వారా ఎంతో పురోగతి సాధించవచ్చని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి రాంజీ అన్నారు. స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ 27వ వార్షికోత్సవ వేడుకలు శనివారం జరిగాయి. కార్యక్రమా నికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.బుర్రా కరుణ కుమార్ అధ్యక్షత వహించి ప్రారంభోపన్యాసం చేసి, కళాశాల వార్షిక నివేదికను సమర్పించారు. ఈ.సి.ఇ విభాగానికి చెందిన కమ్మెల సాయి సంజన కస్తూరికి బెస్ట్ ఔట్ గోయింగ్ స్టూడెంట్ గా వల్లభనేని కృష్ణ కుటుంబ రావు స్మారక బంగారు పతక పురస్కారాన్ని, నగదు బహుమతి, సర్టిఫికెట్‌లను అందించారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు విభాగాల వారీగా బంగారు పతకాలను అందజేశారు. అదే విధంగా పి.హెచ్.డి. పట్టా పొందిన 13 మంది కళాశాల అధ్యాపకులను యాజమాన్యం నగదు బహుమతులతో ప్రోత్సహించింది.ఈ కార్యక్ర మంలో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ (ఇం.) సత్యనారాయణ రావు వల్లూరుపల్లి ,కో సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రామకష్ణ వల్లూరుపల్లి, ప్రమోటర్ సొసైటీ అధ్యక్షులు వల్లభనేని సుబ్బారావు, ఉపాధ్యక్షులు కె.వి.కష్ణరావు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన నత్యాలు, గీతాలాపన అబ్బుర పరిచాయి.

పాడి రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత : చలసాని



చెక్కు అందిస్తున్న చలసాని ఆంజనేయులు

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్(గన్నవరం) : హనుమాన్‌జంక్షన్ క్లస్టర్ పరిధిలోని 125 పాల సంఘాలకు2024-2025 ఆర్థిక సంవత్సరం కు 3వ విడతకు సంబంధించి నాలుగు నెలల బోనస్ 2,13,88,339 రూపాయల చెక్కులను కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాబోర్డ్ డైరెక్టర్ శనగలవెంకట శివజ్యోతి, ఫీడ్ కమిటీ సభ్యులు పిన్నమనేని లక్ష్మీ ప్రసాద్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ చల్లా అన్వేష్ కుమార్, క్లస్టర్ మేనేజర్ మాగంటి హరిబాబు సంఘ అధ్యక్షులు,వేతన కార్యదర్శిలు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు. అనంతరం సంఘ అధ్యక్షులు వరదల సమయంలో ఫ్యాక్టరీ ముంపు కు గురై నష్టాలలో ఉన్న రైతులకు పాల రేటు పెంచి, బోనస్ లను సక్రమంగా ఇచ్చినందుకు చైర్మన్ చలసాని ఆంజనేయులుని పుష్పగుచ్చలతో, శాలువాలతో సంఘ అధ్యక్షులు సత్కరించారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా యూనియన్ పనిచేస్తుందని ఆంజనేయులు తెలిపారు. రైతులకు మంచి పాల రేటు ఇవ్వడంతో పాటు ఉత్పత్తి రంగాలను మరింత పెంచేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ క్రమంలో పాల ధరను కొంతవరకుఆయన పెంచుతామన్నారు.

వికెఆర్‌లో ఉల్లాసంగా ఫేర్‌వెల్ డే

అధ్యాపకులతో విద్యార్థులు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం కేసరపల్లి వి.కే. ఆర్ కళాశాలలో శనివారం ఫైనల్ ఇయర్ బీకాం విద్యార్థుల ఫేర్వెల్ డే వేడుకలు అత్యంత ఉత్సాహంగా ఉల్లాసంగా జరిగాయి. విద్యార్థులు సాంస్కతిక కార్యక్రమాలతో అధ్యాపకులను అలరించారు. డాన్సులతో అదరగొట్టారు. ప్రిన్సిపాల్ డి.శ్రీనివాస్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఉద్యోగాలు పొందడానికి అవసరమైన మార్గాలను ఎంచుకోవాలన్నారు. వ్యక్తిగత స్కిల్స్ ను పెంపొందించుకోవాలని చెప్పారు. పుట్టిన ఊరు, చదువుకున్న కళాశాలను మర్చిపోకూడదన్నారు. అనంతరం అధ్యాపకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నవీన్ కుమార్, జాషువా, రాంబాబు, బాలచంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు

ప్రజాశక్తి, గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు-ముదినేపల్లి రహదారి అభివృద్ధికిరూ 2.50 కోట్లు నిధులు మంజూరైనట్లు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల వ్యవధిలో గుడివాడ నియోజకవర్గంలోని గ్రామాల్లో ఆరు నెలల వ్యవధిలోనే రూ.21.93 కోట్లతో 57.98 కిలోమీటర్ల మేర సిసి రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేశామన్నారు. గుడివాడ, నియోజకవర్గ వ్యాప్తంగా రానున్న రెండు మూడు నెలల్లో పెద్ద ఎత్తున అభివద్ధి పనులకు శ్రీకారం చుట్టమన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్య అభివృద్ధికి పునాది

అవనిగడ్డ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ వార్షికోత్సవంలో ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం అభివృద్ధికి పునాది వేసుకున్నట్లేనని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. అవనిగడ్డ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 29వ వార్షికోత్సవం శుక్రవారం ఆ పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్, ఆయన సతీమణి విజయలక్ష్మి, పూర్వపు ఉమ్మడి జిల్లా కలెక్టర్ బి లక్ష్మీకాంతం శోభలత దంపతులు, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంక ట్రాం సాయి సుప్రియ దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ కషితో నా ఆస్తి దుర్భిక్షం అన్నట్లు విద్యార్థులు నిరంతర కషితో పురోగమించాలని సూచించారు. ఒకనాడు ఫ్రాక్షన్ గ్రామాలకు నిలయమైన దివిసీమలో శాంతి స్థాపించి అవనిగడ్డలో భద్రతకు ప్రమాదం లేదనే భరోసా ఇవ్వటంతోనే ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి ప్రత్యేక వేలాదిమంది అభ్యర్థులు డీఎస్సీ శిక్షణ పొందుతున్నారని తెలిపారు. కష్ణాజిల్లా పూర్వపు కలెక్టర్ బి లక్ష్మీకాంతం మాట్లాడుతూ నైపుణ్యం లేని విద్య నీరసం అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన విద్యా క్రీడల విషయాలలో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన అద్భుతమైన నత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యా నికేతన్ సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ పిఎన్ఎ లంకమ్మ ప్రసాద్ ఆధ్వర్యంలో డైరెక్టర్ ఆర్ పార్థసారథి అధ్యక్షతన జరిగిన ఈ సభలో నెదర్లాండ్స్ పి ఐ ఈ ఈ డైరెక్టర్ రేపల్లె ప్రతాప్, ఎస్ వి ఎల్ క్రాంతి, కళాశాలల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు, సీనియర్ నాయకులు మాదివాడ రాము, ఎంఈఓ అన్నపరెడ్డి పిచ్చయ్య పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎంప్లాయిస్ అసోసియేషన్ దివి యూనిట్ ఎన్నికలు శనివారం అవనిగడ్డ మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఎలక్షన్ అధికారిగా కే కోటేశ్వరరావు, అసిస్టెంట్ ఎలక్షన్ అధికారిగా ఎస్ఏ ఎస్ హుస్సేన్ వ్యవహరించారు. ఎన్నికలలో దివి యూనిట్ అధ్యక్షులుగా అవనిగడ్డ సబ్ ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ అకౌంటెంట్గా విధులు నిర్వహిస్తున్న ఓ ప్రభాకర్ ను ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా నాగాయలంక మండల పరిషత్‌లో జూనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న బర్రె సుమన్ ఎన్నికయ్యారు. ట్రెజరర్ గా ఆవనిగడ్డ విఆర్ఓ పి చంద్రమోహన్, నాగాయలంక మండల పరిషత్‌లో సీనియర్ అసిస్టెంట్ పి జనార్దన్ రావు, అసోసియేటెడ్ ప్రెసి డెంట్ ఎన్నిక కాగా వైస్ ప్రెసిడెంట్‌లుగా అవనిగడ్డ సబ్ ట్రెజరీ కార్యాలయానికి చెందిన సీనియర్ అకౌంటెంట్ రోజా, జి అశోక్ లక్ష్మి, డి వినయ్ బాబు, డి విజయ్ కుమార్, బి బేబీ షాలి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ : వక్ఫ్ బోర్డ్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా 22 డివిజన్ సిపిఎం ఆధ్వర్యంలో శనివారం కరపత్రాల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా పార్టీ తూర్పు సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు బత్తుల చిన్నారావు మాట్లాడుతూ...వక్ఫ్‌బోర్డు చట్ట సవరణ బిల్లును తీసుకొచ్చిన కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ముస్లీంమైనార్టీ ఆస్తులపై బోర్డుకు హక్కు లేకుండా చేయడానికి ఈ చట్ట సవరణ చేశారని విమర్శించారు. చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ప్రతి ఒక్క ముస్లీం, మైనార్టీ సోదరుడు ముందుకు రావాలని కోరారు. అప్రజాస్వామిక పద్ధతిలో ఈ చట్టసవరణ జరిగిందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాయల లక్ష్మణరావు, వాజ శ్రీనివాసరావు, తూబాటి తాండవ కృష్ణ, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

జీతాలివ్వడం లేదని ఆందోళన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఏజెన్సీ అవుట్ సోర్సింగ్ కింద పనిచేస్తున్న స్వీపర్లు 3 నెలల నుండి జీతాలివ్వడం లేదని సంబంధించిన ప్రతినిధులు కాలయాపన చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం పారిశుధ్య పనులను కొద్దిసేపు బహిష్కరించారు. ఏజెన్సీ వారు గత 3 సంవత్సరాల నుంచి కొంత డబ్బు జీతాల నుండి ఇతర (పి ఆఫ్, ఇఎస్ఐ) కోరకు తీసుకొంటూ తమ ఖాతాలో ఎంత సొమ్ము జమ చేస్తున్నారో వివరాలు తెలియచేయడం లేదని వాపోతున్నారు. ఏజెన్సీ ప్రతిసారి 2, 3 నెలల గడువు ముగిసినా పిదప జీతాలు చెల్లిస్తారని సమాచారం. గత డిసెంబర్ నెలలో ఏజెన్సీ కాంట్రాక్ట్ గడువు ముగినప్పటికీ, మార్చి నెల వరకు పొడిగించినారని, వారి గడువు ఎప్పుడూ ముగుస్తోందోనని, సొమ్ము మాకు చెల్లించేలా న్యాయం చేయాలని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విధులు బహిష్కరించిన స్వీపర్లకు సిఐటియు నాయకులు రావెళ్ల శేషు మద్దతు తెలిపారు. ఏజెన్సీ ప్రతినెల ఆసుపత్రి శుభ్రత (ఫినాయిల్, యాసిడ్, హార్పిక్, చీపుర్లు, నేలతుడిచే కర్రలు) కొరకు ఇవ్వవలసిన వస్తువులు సరిగా ఇవ్వడం లేదని పలు విమర్శలు వస్తున్నాయి. ఈ విషయం జిల్లా డిసిహెచ్‌కి సమాచారం ఇచ్చారు. దీనిపై 7వ తేదీ జీతాలు వేస్తామని చెప్పగా స్వీపర్లు విధుల్లో పాల్గొన్నారు.

యాత్రికుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు

ప్రజాశక్తి - వత్సవాయి : శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి అమ్మవారి దేవస్థానం వద్ద వేసవిలో ఎండలు విపరీతంగా పెరుగుతున్న సందర్భంగా యాత్రికుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ బిహెచ్‌విఎన్ కిషోర్ కుమార్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం దర్శనానికి వచ్చే యాత్రికుల కోసం మజ్జిగ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. క్యూలైన్లో ప్రత్యేక చలివేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఆలయం చుట్టూ వైట్ పెయింట్‌ను ప్రత్యేక క్లాతును ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఆదివారం 200 మందికి, మిగిలిన రోజులు 100 మందికి అన్నదాన కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు.

నూతన అధ్యక్షులకు అభినందన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట నియోజకవర్గంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చేలా అందరం కలిసికట్టుగా పనిచేద్దామని వైసిపి జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఇటీవల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వివిధ అనుబంధ విభాగాల నూతన అధ్యక్షుల అభినందన కోదాడ రోడ్డులో గల వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేశారు.

వాడవాడలా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

జగజ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలు జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించారు. పలు కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పలు పార్టీల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఆయన దేశానికి చేసిన సేవలను పలువురు ప్రముఖులు కొనియాడారు.

ప్రజాశక్తి - విజయవాడ : శికామణి సెంటర్‌లో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుండిమెడ క్రాంతి కుమార్, గుడిసె నటరాజ్, నాయకులు గురుమూర్తి తదితరులు స్థానిక శిఖామణి సెంటర్‌లో ఉన్న బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ జగజ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పించడమంటే నేడు మనువాద మతోన్మాదుల చేతుల్లో దగ్ధం అవుతున్న భారత రాజ్యాంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడమే అన్నారు. కార్యక్రమానికి క్రాంతి కుమార్ అధ్యక్షత వహించగా నటరాజ్, గంగాధర్ తదితరులు మాట్లాడారు. క్రాంతికుమార్ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా, నాయకులు శ్యామ్, గంగాధర్, విజయ్, సత్తిబాబు, కోటేశ్వరరావు, వరప్రసాద్, జాన్ మేస్త్రి తదితరులు పాల్గొన్నారు. సెంట్రల్ నియోజకవర్గం టిడిపి కార్యాలయం, 59వ డివిజన్ సింగ్ నగర్ లూనా సెంటర్, 64వ డివిజన్ కండ్రిక సెంటర్, 62వ డివిజన్ ఎల్‌బిఎస్ నగర్‌లో మాజీ ఉప ప్రధాని, దివంగత నేత డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం కేక్ కట్ చేసి, పిల్లలు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. **జగ్గయ్యపేట :** పట్టణంలోని బస్టాండ్ వద్ద గల భారతదేశ మొదటి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌తో 118వ జయంతి సందర్భంగా శనివారం జగజీవన్ రామ్ విగ్రహానికి జిల్లా టిడిపి అధ్యక్షులు, నెట్టెం రఘురామ్, శాసనసభ్యులు, ఏపి పి ఎ సి సభ్యులు, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం చిన్నబాబు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, నియోజకవర్గ ఎస్సీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను జగ్గయ్యపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు నాగేశ్వరరావు వేరువేరుగా పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. **విజయవాడ :** విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా విఎంసి అధికారులు, సిబ్బందితో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్ డాక్టర్ డి.చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, సూపరిండెంటింగ్ ఇంజనీర్ ప్రాజెక్ట్స్ పీ సత్య కుమారి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, విఎంసి సిబ్బంది పాల్గొన్నారు. జగ్జీవన్‌రామ్‌కు విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు నివాళు లర్పించారు. స్థానిక జింఖానా గ్రౌండ్, 24వ డివిజన్ రెడ్ సర్కిల్, ఆంధ్రప్రభకాలనీలోని జనహిత సదనంలో జరిగిన కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, కార్పొరేటర్ కుక్కల అనిత, వైసిపి నాయకులతో కలిసి నివాళులర్పించారు. స్థానిక రాణిగారితోట సుందరయ్య గ్రంథాలయంలో బాబుజగ్జజీవన్ రామ్ జయంతి వేడుకలు శనివారం జరిగాయి. కెవిపిఎస్ జిల్లా నాయకులు జి.క్రాంతి కుమార్, నగర నాయకులు వరప్రసాద్, కేవీపీస్ నగర అధ్యక్షులు ఆదాం తొలుత బాబు జగ్జజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మాజీ నగర ఉపాధ్యక్షులు తమ్మిన చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. **మైలవరం :** బాబు జగజీవన్ రామ్ 118 వ జయంతిని శనివారం మైలవరంలో ఘనంగా

విఎంసిలో బాబూజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళు లర్పించిన మేయర్, తదితరులు

నిర్వహించారు. స్థానిక అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎల్ బి ఆర్ సి ఈ కళాశాలలోఆయన చిత్రపటానికి ప్రిన్సిపాల్ అప్పారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో తెదేపా, వైసిపి, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు. **వీరులపాడు :** పెద్దాపురంలో బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి ఎంపీపీ కోటేరు లక్ష్మి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి నిప్పులపల్లి శాంతమ్మ, గ్రామ ఉపసర్పంచ్ భవిరిశెట్టి లక్ష్మి, మాజీ గ్రామ సర్పంచ్ ఆవులు మాధవి, పాల్గొన్నారు. అన్నవరంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంద పిచ్చి మాదిగ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. **ఎ.కొండూరు :** కంభంపాడు గ్రామంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు భీమాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. కంభంపాడు మెయిన్ సెంటర్‌లో తిరువూరు ఎఎంసి మాజీ ఛైర్మన్ అలవాల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ శావల దేవదత్,

విజయవాడలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళు లర్పించిన కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి, తదితరులు

తిరువూరు ఏఎంసీ మాజీ ఛైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, టిడిపి నాయకులతో కలిసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా 50 మంది సీనియర్ సిటిజనులకు శాలువాలతో ఘనంగా సన్మానించి, స్వీట్ బాక్సులు అందజేశారు. **ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం శక్తినగర్‌లో భీమరాజు గట్టు వద్ద బాబు జగజ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాలకు స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్స్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్, పిసిసి కార్యదర్శి పోతురాజు ఏసుదాస్ తదితరుల నాయకులు పాల్గొని వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. జగజ్జీవన్ రామ్‌కి మాజీ మంత్రి జోగి రమేష్ నివాళులర్పించారు. **విస్సన్నపేట :** స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో బహుజన దళిత ఐక్య వేదిక, బిజెఆర్ నగర్ యూత్ సమన్వయంతో బహుజన దళిత ఐక్యవేదిక అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. **తిరువూరు :** మధిర రోడ్డులోని జగ్జీవన్ విగ్రహానికి రాష్ట్ర ఆర్గా నిక్ సర్టిఫికెట్ అదార్టి ఛైర్మన్ శావల దేవదత్తు, ఎమ్మెల్యే కె.శ్రీనివాసరావు టిడిపి నాయకులతో కలిసి, వైసిపి నియోజక వర్గ ఇన్ ఛార్జ్ నల్లగట్ల స్వామిదాస్ ఆపార్టీ నేతలతో కలిసి, ఎమ్మార్పీ ఎస్ నాయకులు రామారావు తదితరులు పూల మాలవేసి ఘన నివాళి అర్పించారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సత్య నారాయణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గద్దల భారతి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షు లు పల్లెపాటి శ్రీనివాసరావులు బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలవేసి నివా ళులర్పించారు. **వత్సవాయి :** మండలాల్లోనే మక్కపేట, వత్సవాయి, కన్నివేడు, పెద మోదుగుపల్లి తదితర గ్రామాల్లో నిర్వహించారు. ఆయన విగ్రహానికి పోలమాలవేసి పలువురు నాయకులు ఇవాళ అర్పించారు. **భవానీపురం :** భవానీపురంలోని ఎన్డీఏ కార్యాలయంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, దళిత సంఘాల నాయకులు ఎన్డీఏ కూటమినేతలు కలిసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్, రెల్లీ సంఘం నాయకులు భూపతి నంద, రామ్ పిళ్ళ శ్రీనివాసరావు (మాస్టారు), పాల్గొన్నారు.

7న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - విజయవాడ : విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి 7న ధర్నా నిర్వహించనున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.దుర్గారావు తెలిపారు. ఈ మేరకు శనివారం అలంకార్ ధర్నా చౌక్ వద్ద ఉన్న ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ వద్ద పోస్టర్ విడుదల, కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దుర్గారావు మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి ఏప్రిల్ ఏడో తారీఖున జరుగుతున్న ధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే.దుర్గారావు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు విజయరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు, సిఐటియు సెంట్రల్ సిటీ నాయకులు బాబూరావు తదితరులు పాల్గొన్నారు. **మైలవరం :** ట్రాన్స్‌కో, జెన్కో డిస్కాంట్లలో పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ఔట్సోర్సింగ్ డైలీ వేజ్, పీస్ రేట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మైలవరంలో

విజయవాడలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

మైలవరంలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ యూనియన్ (సిఐటియు) జిల్లా నాయకులు ఎల్ రాజు, పి కిషోర్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ జె. అనిల్ కుమార్, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సభ్యులు ఏ గణపతి, పి ప్రసాద, టి శివ, టి రాజశేఖర్ పాల్గొన్నారు.

కెవిఆర్ పూర్వ అధ్యాపకుల సమావేశం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ కె.వి.ఆర్.కళాశాలలో పాలకవర్గ కార్యాలయంలో విశ్రాంత అధ్యాపకసంఘ సమావేశం శనివారం జరిగింది. విశ్రాంత ప్రిన్సిపాల్ ఎన్.సుబ్బారావు సభకు అధ్యక్షత వహించారు. సుబ్బారావు మాట్లాడుతూ నందిగామలో విశ్రాంతాధ్యాపక సంఘం ఏర్పాటు గురించి వివరించారు. సంఘం తరపున రాష్ట్ర విశ్రాంతాధ్యాపక సంఘాధ్యక్షులు యస్వీ కృష్ణారావు, కార్యదర్శి జి.రామకృష్ణారెడ్డి, వానప్రస్థ కార్యనిర్వాహక సంపాదకులు ఈశ్వరప్రసాద్‌ను ఆహ్వానించామని చెప్పారు. అతిథుల గురించి పరిచయం చేశారు. నందిగామ విభాగం కార్యకలాపాల గురించి వివరించారు. రాష్ట్ర సంఘ కార్యదర్శి జి.ఆర్.కె.రెడ్డి అడిషనల్ క్వాంటం విషయంలో హైకోర్టులో ఎదురవుతున్న సమస్యల గురించి వివరించారు. కార్యదర్శి డాక్టర్ లగడపాటి సంగయ్య, డి.కృష్ణ మూర్తి, బి.రఘునాయుడు, వాసిరెడ్డి సత్యనారాయణ ప్రసాద్ మాట్లాడారు. అతిథిగా వచ్చిన పూర్వవిద్యార్థి డాక్టర్ యల్ వెంకటేశ్వరరావు తమ అనుభవాలను చెప్పారు. రాష్ట్ర విశ్రాంతాధ్యాపక సంఘాధ్యక్షులు యస్.వి. కృష్ణారావు, జి.ఆర్.కె.రెడ్డి, ఈశ్వర ప్రసాద్‌లను స్థానిక సంఘనేతలు సత్కరించి, డాక్టర్ లగడపాటి సంగయ్య రచించిన పుస్తకాలను కానుకలుగా అందించారు.

నేటి తరాలకు జగ్జీవన్‌రామ్ ఆదర్శం

● 117వ జయంతి వేడుకల్లో వక్తలు

బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. పలుచోట్ల జరిగిన కార్యక్రమాల్లో ఎంఎల్ఎలు, జిల్లా ఉన్నతాధికారులు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు.

మచిలీపట్నంలో...

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : దాస్ కాపిటల్ పుస్తకాన్ని చదివి అందులోని కమ్యూనిస్టు భావాలను అందిపుచ్చు కున్న సమతా వాది బాబు జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ అన్నారు. శనివారం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ముఖ్యఅతిథిగా విచ్చేసి రాష్ట్ర నాటక అకాడమీ అధ్యక్షులు గుమ్మడి గోపాలకష్ణతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.డి ఆర్ ఓ కే చంద్రశేఖర రావు, సాంఘిక సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడి డబ్ల్యు ఓ ఫణి ధూర్జటి, జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, ఎస్సీ సంఘాల నాయకులు మాచవరపు ఆదినారాయణ, కొడాలి శర్మ, పాల్గొన్నారు. అలాగే సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీకత వసతి గహంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కలెక్టర్ డికె.బాలాజీ, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డిటిడబ్ల్యుఓ సాంఘిక సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడి ఫణి ధూర్జటి, విద్యార్థులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ నేటి తరాల వారికి ఆదర్శప్రాయుడని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు అన్నారు. జిల్లా పోలీసు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు , రిజర్వ్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

అలాగే మచిలీపట్నంలోని లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల హైస్కూల్లో జరుగుతున్న పదవ తరగతి మూల్యాంకన కేంద్రంలో కృష్ణాజిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జిల్లా విద్యాశాఖ అధికారి పి.వి.జె.రామారావు , డిప్యూటీ క్యాంప్ ఆఫీసర్స్ ఐ పద్మారాణి , బి శేఖర్ సింగ్ పాల్గొన్నారు.

అలాగే జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ అన్నారు. మచిలీపట్నంలోని ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, కార్పొరేటర్ దేవలపల్లి అనిత, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** : దేశాభివద్ధి కొరకు బాబూ జగ్జీవన్ రామ్ చేపట్టిన పలురకాల సంస్కరణలను భవిష్యత్ తరాలు గుర్తుంచుకోనేలా ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాలుగా రూపొందించాలని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు ఆన్నారు. చల్లపల్లిలో జరిగిన వేడుకల్లో ఆయనతోపాటు నేతలు మట్ట రాజు,సిహెచ్ సుబ్రహ్మణ్యం ,డి కోటయ్య, కొడాలి ఎలిషా పాల్గొన్నారు. **ప్రజాశక్తి మొవ్వ** : పామర్రు నియోజకవర్గం చాట్ల వానిపురంలో జరిగిన కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొని జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, కష్ణాజిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : ఉయ్యూరు పట్టణం ఐదో వార్డ్ లోని వార్డ్ కౌన్సిలర్ పరిమి సలోమి సంతోషి ఆధ్వర్యంలో బోడె ప్రసాద్ తనయుడు బోడే వెంకట్రామ్, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు దండమూడి చౌదరి, నగర పంచాయతీ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ(నాని) తదితరులు జగ్జీవన్ రామ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని కలువపాముల గ్రామంలో రావెళ్ల వరుణ్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన నిర్వహించారు. **ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్** : జగజీవన్ రామ్ అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం సమానత్వం కోసం పోరాడారని ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ కార్పొరేషన్ చైర్మన్ గుమ్మడి గోపాలకష్ణ పేర్కొన్నారు. కష్ణా జిల్లా పరిషత్ సమావేశపుహాలులో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కష్ణా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జయంతి వేడుకల్లో విశ్రాంతి ఆచార్యులు డాక్టర్ జగన్ మోహన్ రావు, సిపిఎం నాయకులు కొడాలి శర్మ, సిపిఐ నాయకులు లింగం ఫిలిప్ పాల్గొన్నారు.

అలాగే మచిలీపట్నం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి పేర్ని వెంకటరామయ్య తనయుడు కష్ణమూర్తి, మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ నాగేశ్వరరావు దంపతులు, మాజీ చైర్మన్ షేక్ సిలర్ దాదా, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అలాగే మోపిదేవిలో జరిగిన కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మోపిదేవి మండల కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరరావు (బుల్లి), ఎస్సీ సెల్ మండల కన్వీనర్ చోడాబత్తిన పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు మోటుపల్లి రెడ్డమ్మ, కొక్కిలిగడ్డ మాధవ రావులు జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **ప్రజాశక్తి- గన్నవరం** : గన్నవరంలోని సుందరయ్య పార్క్ ఎదురుగా ఉన్న జగజ్జీవన్ రామ్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయకులు కేకను కట్ చేసి వేడుకలు జరిపారు. నిడమర్తి నాగేశ్వరరావు, రాచేటి మురళి, విక్టర్ బాబు, రత్నం తదితరులు పాల్గొన్నారు. కేసరపల్లి, ముస్తాబాద్, సూరంపల్లి గ్రామాల్లో వేడుకలు జరిగాయి. దళిత సంఘాల నాయకులు హాజరయ్యారు. **ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం)** : బాపులపాడు మండలం వీరవల్లిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పిల్లా అనిత , ఉప సర్పంచ్ లంక అజయ్, మాజీ సర్పంచ్ పిల్లా రామారావు సచివాలయం సిబ్బంది, దళిత నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : పమిడిముక్కల మండలంలో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగుల సమైక్య సంఘం అధ్యక్షులు బండపల్లి యోబు, ముళ్లపూడి నాగార్జున, వైఎస్ఆర్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలమంచిలి గణేష్, చోరగుడి గ్రామ సర్పంచ్ కందిమల్ల పూర్ణ కుమారి, మామిడిపల్లి కొడాలి రవి, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి గూడూరు** : గూడూరు సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్

అవనిగడ్డలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

మొవ్వలో నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ వర్ల కుమార్ రాజా

జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం వెనకబడిన వర్గాల కోసం పోరాడిన దార్శినికుడు బాబు జగజీవన్ రామ్ అన్నారు. కూటమి నాయకులు, పోతన స్వామి, దాసరి ఉమా సాయిరాం, కోలపల్లి రజిని పాల్గొన్నారు. **ప్రజాశక్తి, గుడ్లవల్లేరు** : మండలంలోని డోకిపర్రు,అంబేద్కర్ నగర్ లో జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరు రవికుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు పోలమాలవేసి ఘన నివాళులర్పించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో ఎమ్మార్పీఎస్ నాయకులు బుల్లా త్యాగరాజు ఆధ్వర్యంలో 400 లీటర్ల మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల పరిషత్ అభివద్ధి అధికారి టి విజయ సారథి, సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : నేరేళ్లపాలెం బస్టాండ్ సెంటర్లో ఉన్న బాబు జగ్జీవన్‌రామ్ అంబేద్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం పూలదండలు వేసి నివాళులర్పించారు. టిడిపి నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, ఎన్ఆర్ఐ నియోజకవర్గ నాయకులు బొ బ్బా గోవర్ధన్, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, ఘంటసాల ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు. అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గుర్రం బసవయ్య తదితరులు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ నలకుర్తి పథ్వీ రాజు, ఎస్సీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు నలుకుర్తి రమేష్ పాల్గొన్నారు. అలాగే టిడిపి నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, ఎన్ఆర్ఐ టిడిపి నియోజకవర్గ నాయకులు బొబ్బా గోవర్ధన్, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, మేడికొండ విజయ్, కోమటి ప్రసాద్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ** : గుడ్‌మెన్ పేటలోని జగజ్జీవన్‌రావ్ విగ్రహానికి ఎం.ఆర్.పి.ఎస్. నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కంచర్ల సుధాకర్, దళిత నాయకులు పొంగులేటి జయరాజు, గంధం సైమన్‌బాబు, తాళ్ళూరి ప్రశాంత్, ఆర్‌డివో బాలసుబ్రహ్మణ్యం, 2టౌన్ సిఐ నాగప్రసాద్, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, ఎక్సైజ్ సిఐ రమణ, బూరగడ్డ శ్రీకాంత్ పాల్గొన్నారు. అలాగే టిడిపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్, స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, పట్టణ, రూరల్ మండలాల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, నాయకులు జగన్‌మోహనరావు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణకు వ్యతిరేకంగా కరపత్రాలు పంపిణీ

కంకిపాడులో...

ప్రజాశక్తి-మొవ్వ : లౌకిక విలువలను మైనారిటీ హక్కులను హరిస్తున్న వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా నిరసన తెలపాలని శనివారం మండల పరిధిలోని నిడుమోలు ,పెదపూడి గ్రామాలలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మొవ్వ మండల కార్యదర్శి శీలం నారాయణరావు, శాఖ సభ్యులు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, కొనకళ్ల రాంబాబు, ఉప్పలపు వెంకటాద్రి, జొన్నలగడ్డ వాసు, పాల్గొన్నారు.**ప్రజాశక్తి-కంకిపాడు** : కంకిపాడు మండల పరిధిలోని కంకిపాడు, ఈడుపుగల్లు, నెప్పల్లి, బొడ్డపాడు గ్రామాలలో సిపిఎం మండల కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో వక్స్ బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వి శివశంకర్ తోపాటు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు. అలాగే పెనమలూరు మండలం తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని పోరంకి, యనమలకుదురు, కానూరు సనత్ నగర్ మొదలగు ప్రాంతాలలో కూడా కరపత్రాల పంపిణీ చేశారు. ఉప్పాడ త్రిమూర్తులు, మస్తాన్వలి, మాది నాగేశ్వరరావు, పిల్లి వసంతరావు, సుభాని పాల్గొన్నారు.

అవనిగడ్డ- కోడూరు రహదారి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : దివిసీమలో గత ఆరు ఏడు సంవత్సరాల నుండి నరకంగా మారిన కోడూరు అవనిగడ్డ రహదారి పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. నియోజకవర్గంలో ఈ రహదారి ఎన్నికల అంశంగా కూడా ప్రచారంలోకి వచ్చింది. పున ప్రారంభమైన రహదారి నిర్మాణ పనులను నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం శనివారం రామచంద్రపురం వద్ద నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు పర్యవేక్షిస్తున్న ఆర్ అండ్ బి శాఖ డి ఈ ఎం రమేష్ మాట్లాడుతూ మే నెల ఆఖరులోపు రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, జనసేన కోడూరు మండల పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య, కూటమి నాయకులు టీవీ గిరి పాల్గొన్నారు.

భట్లపెనుమర్రు హైస్కూలు వజ్రోత్సవ వేడుకలు

ప్రజాశక్తి మొవ్వ : మొవ్వ మండలం భట్లపెనుమర్రు గ్రామంలో శ్రీ పోల వరపు శేషయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వజ్రోత్సవ వేడుకలు శనివారం పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలకు పూర్వ విద్యార్థులం దరూ తమ కుటుంబాలతో హాజరైయ్యారు. వజ్రోత్సవ వేడుకలలో భాగంగా పాఠశాలలో జాతీయ పతాక రూపశిల్పి పింగళివెంకయ్య, పాఠశాల వ్యవస్థాపకులు పోలవరపు శేషయ్య, విగ్రహాలను ఆవిష్కరించారు. జెండా వందనం అనంతరం సభా కార్యక్రమాన్ని ఎంపీపీ కొండేటి ఇందిర జ్యోతి ప్రజ్వలం చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్టా ఇందిర, ప్రధానోపాధ్యాయులు సి హెచ్, ఎస్,బి,కె సుబ్రహ్మణ్యం, గ్రామస్తులు పాల్గొని ఉపాధ్యా యని, ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి ఘంటసాల : ఘంటసాల మండలం లంకపల్లి ఇందిరాకాలనీలో విగ్రహ దాత నలుకుర్తి సురేష్ రూ. లక్ష ఆర్థిక సహకారంతో, గ్రామస్తులు సహకారంతో శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని గ్రామస్తులు, ప్రముఖులతో కలిసి సురేష్ ఆవిష్కరించారు. జగజ్జీవన్ రామ్ ఆశయాలు దేశానికి శరణ్యమని పలువురు వక్తలు పేర్కొన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి భారీ పూల దండలు వేసి నివాళులర్పించారు. బాబూ జగజీవన్ రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన జరిపారు. జగజీవన్ రామ్ కమిటీ సభ్యులు నలుకుర్తి సుప్రవర్త్, కొల్లూరి నరేష్ పెనుమాక రత్నగిరి, కుంపటి అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

పలువురికి పరామర్శ

ప్రజాశక్తి-చల్లపల్లి : అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్ర సాద్ శనివారం చల్లపల్లి మండలంలో పలువురిని పరామర్శిం చారు. మండల పరిధిలోని లక్ష్మీపురం శివారు రామానగరంలో చల్లపల్లి పబ్లిక్ స్కూల్ అధినేత తుమ్మల సీతా రాంబాబు మాతృమూర్తి మృతి చెందగా ఆయనను, తుమ్మల వెంకట దినేష్, కుటుంబ సభ్యులను పరామర్శించారు. తుమ్మల ఉదయలక్ష్మి మతికి తన సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే రామానగరంలో ప్రముఖ మెడికల్ షాప్ నిర్వాహకులు, టీడీపీ నాయకులు వేమూరి కిషోర్ బాబు ఇటీవల ఆకస్మిక మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. కిషోర్ బాబు చిత్రపటానికి నివాళి అర్పించారు. అలాగే పడమర వైపు టీడీపీ మైనారిటీ నాయకుడు పఠాన్ జిలాని మాతమూర్తి ఇటీవల మృతి చెందగా, జిలానిని పరామర్శించారు. ఆయా కార్యక్రమాల్లో ఘంటసాల ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, వైస్ ఎంపీపీ, టీడీపీ మండల అధ్యక్షులు మోర్ల రాంబాబు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలల క్రీడా పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : శ్రీ చైతన్య పాఠశాలల జోనల్ క్రీడా పోటీలు శనివారం గోశాల శ్రీ చైతన్య హైస్కూల్‌లో జరిగాయి. ఈ పోటీలను కంకిపాడు సిఐ జె.మురళీ కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని తెలిపారు. శ్రీ చైతన్య విద్యాసంస్థలు చదువుతో పాటు విద్యార్థికి అన్నీ రంగాలపై ఆసక్తి పెంచే దిశగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారాణి ఈ సందర్భంగా యాజమాన్యాన్ని అభినందించారు. శ్రీ చైతన్య విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ జీఎం ఎం.మురళీ కృష్ణ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యా సంస్థలు ఆధ్వర్యంలో అన్ని పాఠశాలలోని క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గోశాల స్కూల్ ప్రిన్సిపాల్ పి.శివ పలువూరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తల్లీ బిడ్డ సంరక్షణతోనే ఆరోగ్యవంతమైన భవిష్యత్తు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : తల్లీబిడ్డ ఆరోగ్యం గురించి ప్రభుత్వాలు, ప్రజలు వైద్య రంగాలు ఆనందిత దీక్షతో కృషి చేయాలని, అప్పుడే ఆరోగ్యకరమైన సమా జం ఏర్పడుతుందని అని ప్రముఖ వైద్యులు సమరం పేర్కొన్నారు. ఈ నెల 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన నినాదం 'తల్లీ బిడ్డ సంరక్షణతోనే ఆరోగ్య కరమైన భవిష్యత్తు' అంశంపై వాసవ్య నర్సింగ్ హెరీమ్‌లో శనివారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆయన మాట్లాడుతూ, తల్లీబిడ్డ ఆరోగ్యంతోనే బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వాలు మాతా శిశు సంరక్షణకై తగిన శ్రద్ధ వహించాలని, దానికి తన వంతుగా సహకారం అందిస్తానని హామీ ఇచ్చిందన్నారు. ఏటా కనీసం 3లక్షల మంది తల్లులు గర్భిణీలుగా ఉండగానో, కాన్పు సమయంలోనో, కాన్పు తర్వాతో మరణించడం ఉందని, ఇది చాలా బాధాకరమైన విషయమని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆవేదన వ్యక్తపరిచిందన్నారు. ఏటా 20లక్షల మంది శిశువులు పుట్టిన మొదటి నెలలోపే మరణిస్తున్నారని, ఇది ప్రభుత్వం, ప్రజలు, వైద్య రంగాల వైఫల్యమే అని పేర్కొందన్నారు. మరో 20 లక్షలమంది శిశువులు కాన్పు అవుతుండగానో, కాన్పు ముందుగానో ప్రాణాలు కోల్పోయి నిర్జీవంగా పుడుతున్నారని, ఇది వైద్య సౌకర్యాల కొరతని కొట్టొచ్చినట్లు చెబుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొందన్నారు. వైద్య సౌకర్యాలు సమకూర్చడంలో ప్రభుత్వాలు, వైద్య రంగాలు కృషి చేస్తే ఆ తల్లీ బిడ్డ సంతోషించడమే కాకుండా కుటుంబాలు సంతోషంగా, సమాజం ఆరోగ్యంగా పెంపొందుతాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆశాభావం వ్యక్తపరిచారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆకాంక్షలని ప్రపంచ దేశాల ప్రభుత్వాలు, వైద్య రంగాలు, ప్రజలు చిత్తశుద్ధితో కృషి చేయాలని సమరం కోరారు.

మాట్లాడుతున్న డాక్టర్ సమరం

చిరు వ్యాపారులపై కక్షసాధింపు

విజయవాడ బీసెంట్ రోడ్లో చిరు వ్యాపారులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా చిరువ్యాపారులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రాజకీయ కక్షలతో కొందరు ప్రజాప్రతినిధులు బీసెంట్ రోడ్డులో పోటీగా కొత్తగా కొందరితో చిరువ్యాపారాలు పెట్టడం శోచనీయం. ఇది ఇప్పటికే ఉన్న చిరు వ్యాపారుల పొట్టడమే అవుతుంది. బీసెంట్ రోడ్డులో నాలుగైదు దశాబ్దాల నుంచి ఎంతో అన్యోన్యంగా, కలిసిమెలిసి వ్యాపారులు, హాకర్లు వ్యాపారాలు చేసుకుంటున్నారు. చిరువ్యాపారులు తట్టా, బుట్టా, బల్లలపై వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అలాగే ఎన్నో ఏళ్లుగా బీసెంట్ రోడ్ మహంతి మార్కెట్ వద్ద చేపల వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న వారి కుటుంబాలను రోడ్లు పాలు చేసే ప్రయత్నాలూ ఆందోళనకు గురిచేస్తున్నాయి. హాకర్లపై అధికార పార్టీకి చెందిన కొందరు ప్రజా ప్రతినిధులు, నాయకులు హాకర్లపై వేధింపులకు పాల్పడడం సరికాదు. విజయవాడ నగరంలో ఎటువంటి ట్రాఫిక్‌కు, ప్రజలకు అంతరాయం లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండే ధరలతో వ్యాపారాలు చేసుకుంటున్న వీరిని తొలగించేందుకు ప్రయత్నించడం సబబు కాదు. కండ్రిక, రాజీవ్ నగర్, మధురానగర్, సత్యనారాయణపురం, గుణదల, భానునగర్, లెనిన్ సెంటర్లతోపాటు మరికొన్ని ప్రాంతాల్లో హాకర్లను తొలగించి వారి కుటుంబాలను రోడ్ల పాలు చేసే ప్రయత్నాలు ఆందోళన కలిగిస్తున్నాయి. మహంతి మార్కెట్‌ను తరలించడానికి రెండు కోట్ల రూపాయల మేర డీల్ జరిగిందని, దీనిలో కొందరు అధికార పార్టీ నేతల పాత్ర ఉందని పత్రికల్లో సైతం వార్తలు రావడం ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువస్తుందనడంలో సందేహంలేదు. మార్చి 12న బీసెంట్ రోడ్‌లో వ్యాపారాలు చేసుకుంటున్న వారి మధ్యలో

కొత్తగా కొందరితో తోపుడుబండ్లు పెట్టించి పాత వారి జీవనోపాధిని దెబ్బతీయడం కక్షపూరిత రాజకీయాలకు కిందకే వస్తుంది. ఇదేమని ప్రశ్నించిన చిరు వ్యాపారస్తులపై కక్ష కట్టి షాపు యజమానులను, అధికారులను తెలుగుదేశం నాయకులు రెచ్చగొట్టి బీసెంట్ రోడ్‌లో చిరు వ్యాపారులను తొలగించాలని చూడడం గర్హనీయం. ఈ నేపథ్యంలో బాధితులకు అండగా నిలబడి చిరు వ్యాపారుల పొట్టలు కొట్టొద్దని, పాత వ్యాపారాలు యధావిధిగా కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని, వారికి గుర్తింపు కార్డులు, ప్రభుత్వ బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలని కోరుతూ మహంతి మార్కెట్ వద్ద ఆందోళన నిర్వహించి కలెక్టర్, పోలీస్ కమిషనర్, మున్సిపల్ కమిషనర్‌కు విజయవాడ హాకర్స్, తోపుడు బండ్ల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో వినతిపత్రాలు సమర్పించడం అభినందనీయం. కానీ దీనిని సహించలేని తెలుగుదేశం నాయకులు, ప్రజాప్రతినిధులు సిఐటియు నాయకులపైనే అసత్య ఆరోపణలు చేసి రాజకీయ లబ్ధిపొందాలని చూడడం సరికాదు. ఈ నేపథ్యంలో దొంగేదొంగ అన్నట్లు తెలుగుదేశం నాయకులు, ప్రజాప్రతినిధులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని చిరు వ్యాపారుల వద్ద లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. అంతేగాక రవీంద్ర కూల్ డ్రింక్ షాప్ వద్ద, అన్సారీ పార్క్ ఎదురుగా దౌర్జన్యంగా వ్యాపారాలు పెట్టించి రోజువారి వసూలు చేస్తూ లక్షల రూపాయలు గడిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఒకపక్క ముఖ్యమంత్రి చంద్రబాబు పి-4 ద్వారా పేదరికాన్ని నిర్మూలిస్తామని చెబుతుండగా, మరోపక్క ఆ పార్టీకి చెందిన కొందరు నేతలు, ప్రజాప్రతినిధులు పేదల పొట్టలు కొట్టే ప్రయత్నాలు చేయడం శోచనీయం. ఇప్పటికైనా ఆ పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు చిరువ్యాపారుల జీవనోపాధిని దెబ్బతీయకుండా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. అంతేగాక వారికి గుర్తింపుకార్డులు, బ్యాంక్ రుణాలు ఇచ్చి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది.

- డెస్క్

ఇంద్రియ జ్యూయలరీకి హన్సిక ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : 'ఇంద్రియా' సాంప్రదాయాన్ని సాంకేతికతతో కలిపి తన దృక్పథాన్ని మరింత బలపరుస్తుందని ప్రముఖ సినీ నటి హన్సిక మోత్వాని అన్నారు. శనివారం విజయవాడ నగరంలోని ఎంజీ రోడ్డులో ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన ప్రీమియం జ్యూయలరీ బ్రాండ్ 'ఇంద్రియా' మొదటి స్టోర్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జువెల్లరీలో ఈ అద్భుతమైన నైపుణ్యం వినియోగదారులకు మరింత చేరువ చేస్తుందని, భారత ఆభరణాల పట్ల ఉన్న ప్రేమను మరింత గొప్పదిగా మార్చుతోందన్నారు. అనంతరం ఇంద్రియా సిఇఒ సందీప్ కోహ్లీ మాట్లాడుతూ ఆభరణాలు ఇప్పుడు కేవలం పెట్టుబడి గమ్యంగా కాకుండా, వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే శక్తివంతమైన స్టేట్మెంట్‌గా మారుతున్నాయన్నారు. ఇంద్రియాలో ప్రత్యేకత, వినూత్న డిజైన్లు, వ్యక్తిగత సేవ, స్థానిక సాంస్కృతిక స్పర్శలపై ఆధారపడి మా ఉనికిని నిర్మించుకున్నామన్నారు. సంప్రదాయం, ఆధునికత కలిసే విజయవాడ వంటి నగరం, మా దృక్పథానికి పరిపూర్ణ వేదిక అని అన్నారు. ఈ ప్రారంభంతో, వారసత్వాన్ని, నవీనతను మెచ్చే వినియోగదారులకు మా ప్రత్యేక శిల్పనైపుణ్యాన్ని అందిస్తున్నామ' అని తెలిపారు. ఆదిత్య బిర్లా గ్రూప్ నమ్మకమైన వారసత్వం ఇప్పుడు 'ఇంద్రియా' ద్వారా అత్యుత్తమ ఆభరణాల రూపంలో ఈ నగరంలో ప్రవేశించిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రెండో అతిపెద్ద జనాభా కలిగిన ఈ నగరం, వాణిజ్యం, సంస్కృతి, విద్యా రంగాల్లో కీలక కేంద్రంగా నిలుస్తుంది. 20,000 పైగా ఆభరణాల, 5,000 పైగా ప్రత్యేక డిజైన్లతో ఇంద్రియా దక్షిణ భారతదేశంలో పెరుగుతున్న లగ్జరీ మార్కెట్‌లోకి బలంగా ప్రవేశించిందన్నారు. ఇక్కడ ఆలయ ఆభరణాలు, వారసత్వ డిజైన్లు, ప్రత్యేకంగా రూపొందించిన ఆభరణాలకు పెరుగుతున్న డిమాండ్ మధ్య 'ఆంధ్రప్రదేశ్ వాణిజ్య రాజధాని'గా పేరొందిన విజయవాడ విలాసవంతమైన ఆభరణాల రంగంలో కీలక గమ్యస్థానంగా మారుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య బిర్లా జ్యువెలరీ, ఇంద్రియ హెడ్ రిటైల్, మర్చండైజింగ్ అనంతనారాయణన్ హరిహరన్, ఇంద్రియ సీయమ్ఓ శాంతిస్వరూప్ పాండా పాల్గొన్నారు.

నగరంలో జాక్ చిత్ర బృందం సందడి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలో జాక్ మూవీ టీం సందడి చేసింది. ఏప్రిల్ 10న తమ చిత్రం విడుదల కానుందని, కామెడీ లవ్ యాక్షన్ సన్నివేశాలు ఈచిత్రంలో పుష్కలంగా ఉన్నాయనీ చిత్ర కథానాయకుడు సిద్దు జొన్నలగడ్డ తెలిపారు. ఇంటర్వెల్ సన్నివేశాలు ఉత్కంఠకు గురిచేస్తాయని, తమ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. జాక మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా హీరో జొన్నల గడ్డ సిద్ధు, హీరోయిన్ వైష్ణవి చైతన్య, నిర్మాత డివిఎస్ ప్రసాద్ నగరంలో సందడి చేశారు. బందర్ రోడ్డులోని ప్రముఖ గేట్ వే హెూటల్ నందు నిర్వహించిన మీడియా సమావేశంలో హీరో సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ విజయవాడ రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. జాక్ మూవీ స్టోరీ విన్నప్పుడు చాలా ఎక్సైటింగ్‌గా ఫీల్ అయ్యానని, హీరోయిన్‌తో ఈ మూవీలో కెమిస్ట్రీ బాగా వర్క్ అవుట్ అయిందన్నారు. కామెడీ లవ్ యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను అలరిస్తాయనీ, ఇంటర్వెల్ సన్నివేశాలు ఉత్కంఠకు గురిచేస్తాయన్నారు. హీరోయిన్ వైష్ణవి చైతన్య వేసే పంచులు ఈ మూవీలో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తాయనీ చెప్పారు. టిల్లు క్యూబ్, తెలుసు కదా తో త్వరలో ప్రేక్షకుల ముందుకి రాబోతున్నామని అన్నారు. ఈ చిత్రానికి ముగ్గురు సంగీత దర్శకులు పనిచేశారనీ, ఒక్కొక్క పాట చాలా డిఫరెంట్‌గా ఉంటుందన్నారు. అనంతరం హీరోయిన్ వైష్ణవి చైతన్య మాట్లాడుతూ...హీరో సిద్దు జొన్నల గడ్డతో కలిసి నటించిన చాలా సంతోషంగా ఉందన్నారు. జాక్ స్టోరీ చాలా డిఫరెంట్‌గా ఉంటుందనీ, బేబీ మూవీకి జాక్ మూవీకి సంబంధం లేదన్నారు. రెండు డిఫరెంట్ జోనర్లు అని, ఈ చిత్రాన్ని ప్రేక్షకులు విజయవంతం చేయాలని కోరారు. అనంతరం నిర్మాత బివిఎస్ఎన్.ప్రసాద్ మాట్లాడుతూ ఈ చిత్రం కచ్చితంగా 1000 కోట్లు కలెక్షన్స్ అందుకోబోతుందన్నారు. బొమ్మరిల్లు భాస్కర్ ఈ చిత్రాన్ని ఎంతో అద్భుతంగా నిర్మించారనీ, ఆయన చెప్పిన కథ నచ్చిన వెంటనే చిత్రం తీయడానికి ముందుకు వచ్చాననీ, పవన్ కళ్యాణ్ డేట్ ఇస్తే ఖచ్చితంగా ఆయనతో కూడా చిత్రాన్ని తీస్తామనీ అన్నారు.సిద్దు డిఫరెంట్ కోణంలో ప్రేక్షకులకు కనిపిస్తారన్నారు.

మాట్లాడుతున్న హీరో సిద్ధు జొన్నలగడ్డ

పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎల్‌హెచ్‌ఆర్ విద్యార్థి

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక డాక్టర్ లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైనట్లు ఆ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మేజర్ మన్నే స్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సిహెచ్.దుర్గాప్రసాద్ కృష్ణ విశ్వవిద్యాలయం తరఫున ఈనెల 7, 8 తేదీల్లో జమ్మూ కాశ్మీర్లో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. విజయవాడలో జరిగిన కృష్ణ యూనివర్సిటీ అంతర్ కళాశాలల పవర్ లిఫ్టింగ్ పోటీల్లో దుర్గాప్రసాద్ అత్యుత్తమ ప్రతిభను కనపరిచి 67 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించారన్నారు. దుర్గాప్రసాద్ను కళాశాల ప్రిన్సిపాల్ రవి, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

పవర్ లిఫ్టింగ్ లో బంగారు పతకం సాధించిన దుర్గాప్రసాద్

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.